

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## తిరుమల లడ్డూ వివాదంపై

సుప్రీం విచారణ రేపటికి వాయిదా

4

## బడుగులను పీక్కుతిన్నావ్

నాసిరకం మద్యంతో ఆడబిడ్డల తాళిబొట్లు తెంచావ్

నువ్వు నీతులు మాట్లాడితే నమ్మరు జగన్: అనగాని

4

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు వైభవంగా అంకురార్పణ

- నేటినుంచి 12 వరకూ బ్రహ్మోత్సవాలు
- గతం కన్నా మిన్నగా ఏర్పాట్లు చేశాం
- టీటీడీ ఈవో జె శ్యామలరావు వెల్లడి

7



## దుర్గమ్మ ఉత్సవాలు విజయవంతం చేద్దాం

- రెవెన్యూ, పోలీస్, దేవాదాయ శాఖల మధ్య సమన్వయమే కీలకం
- దేవదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి
- సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

8

# 15 శాతం వృద్ధిరేటు లక్ష్యం



- సంకల్ప సాధన దిశగా అధికార్లు పనిచేయాలి
- గత ఐదేళ్లలో ప్రజల తలసరి ఆదాయంలో వృద్ధి తగ్గింది
- జీవన ప్రమాణాలు పెంచే కార్యక్రమాలపై శాఖలు దృష్టిపెట్టాలి
- వచ్చే జనవరి నుంచి ఆచరణలోకి పీ-4 విధానం
- జీఎస్డీపీపై సచివాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష

2 లో



## బీసీల బాగే బాబు లక్ష్యం



- 'సీడ్'తో సంచార జాతుల అభివృద్ధికి పెద్దపీట
- బీసీ విద్యార్థుల విద్యకు అత్యంత ప్రాధాన్యత
- బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో సీసీ కెమెరాలు
- 100 బీసీ హాస్టళ్లలో త్వరలో రిసోర్సు సెంటర్లు
- విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ
- డ్యాష్ బోర్డులో విద్యార్థుల హెల్త్, ప్రొగ్రెస్ రిపోర్టులు
- బీసీల సంక్షేమానికి నిధులు కొరత రానివ్వబోం
- బీసీ పథకాలపై వర్క్‌షాప్‌లో మంత్రి సవిత వెల్లడి

5

## మత్తురహిత ఏపీ లక్ష్యం

- మాదక ద్రవ్యాలపై ఎన్డీయే ఉక్కుపాదం
- డ్రగ్స్ కట్టడికి అధునాత సాంకేతిక సాయం
- నిర్లక్ష్యం వహిస్తే.. తరాన్నే నష్టపోతాం..
- వ్యూహాత్మక చెక్‌పోస్టులు, హాట్ స్పాట్లు
- జిల్లాకో 'నార్కోటిక్ కంట్రోల్ సెల్'
- 'స్టేట్ టాస్క్ ఫోర్స్' ద్వారా గట్టినిఘా వ్యవస్థ
- కేబినెట్ సబ్ కమిటీ భేటీలో మంత్రి లోకేష్
- టోల్‌ఫ్రీ నెంబరుకు సమాచారమిస్తే రివార్డులు: హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి

3



## ముమ్మాటికీ అది కల్తీ నెయ్యే!



- వైసీపీ పాపంలోని నిజాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి
- ఏఆర్ ఫుడ్స్ ఉత్పత్తి సామర్థ్యం నెలకు 16 టన్నులు మాత్రమే
- అందుకు తితిదే టెక్నికల్ టీం రిపోర్టే సాక్ష్యం..
- మీడియాతో తెదేపా జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిరామ్

9

## వడిగా విద్యుత్ అడుగులు

- ఏపీని దేశంలోనే అగ్రగామిగా నిలుపుతాం
- పెట్టుబడిదారులకు ఎన్డీయే వెన్ను దన్ను
- ఇన్వెస్టర్లతో సమీక్షలో మంత్రి గొట్టిపాటి భరోసా



- వివరాలు 3 లో..

## నవమోసాలు చేయబట్టే.. నవగ్రహాలు దాటించారు!

- వైసీపీ వైఖరిపై మంత్రి డోలా చిర్రుబుర్రు
- సూపర్ సిక్స్ అమలుతో సూపర్ స్ట్రోక్ ఇస్తామని వ్యాఖ్య

4



## అసోం రామ్స్‌పై అధ్యయనం

- మంత్రి ఆధ్వర్యంలో ఉన్నతాధికార్ల పర్యటన
- అసోం పబ్లిక్ వర్క్స్ డిపార్టమెంట్‌తో భేటీ
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన అధికార్లు
- నేడూ కొనసాగనున్న బృందం పర్యటన

9



## సనాతన ధర్మం కోసం ఏదైనా వదులుకుంటా



తిరుపతి వారాహి సభలో పవన్ కళ్యాణ్

- వివరాలు 4 లో..

## పెట్రోల్ పోసి నిప్పుపెట్టారు.. కేసు నీరుగారుస్తున్నారు!

- రాజీ యత్నాల్లో ఎమ్మెల్సీ అనంతబాబు అనుచరులు
- అమరావతిలో పొలం ఉందంటూ మోసం చేశారు
- రాష్ట్రంలో భూకబ్జాలపైనా వెల్లువెత్తిన అర్జీలు



- వివరాలు 6 లో..

# మత్తురహిత ఏపీ లక్ష్యం




- మాదక ద్రవ్యాలపై ఎన్డీయే ఉక్కుపాదం
- డ్రగ్స్ కట్టడికి అధునాతన సాంకేతిక సాయం
- నిర్లక్ష్యం వహిస్తే.. తరాన్నే నష్టపోతాం..
- వ్యూహాత్మక చెక్‌పోస్టులు, హాట్ స్పాట్లు
- జిల్లాకో 'నార్కోటిక్ కంట్రోల్ సెల్'
- 'స్టేట్ టాస్క్ ఫోర్స్' ద్వారా గట్టినిఘా వ్యవస్థ
- కేబినెట్ సబ్ కమిటీ భేటీలో మంత్రి లోకేష్
- టోల్‌ఫ్రీ నెంబరుకు సమాచారమిస్తే రివార్డులు: హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి



అమరావతి (చైతన్య రథం): సాంకేతిక పరిజ్ఞానం సాయంతో గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్ర ణకు ఏర్పాటైన మంత్రుల ఉపసంఘం రెండో సమా వేశం సచివాలయంలో జరిగింది. హోంమంత్రి వంగల పూడి అనిత అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి నారా లోకేష్‌తో పాటు ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర, ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్, గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, డీజీపీ ద్వారకా తిరుమల రావు, ఇతర పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## కఠిన చర్యలు లేకుంటే.. తరాన్ని నష్టపోతాం

గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు ఇప్పుడు కఠిన చర్యలు చేపట్టకుంటే.. ఒక తరాన్ని నష్ట పోతామని ఐటీ మంత్రి నారా లోకేష్ స్థిరంగా ప్రకటిం చారు. గంజాయి దుష్పరిణామాలపై ప్రజల్లో అవగా హన కల్పించడం కోసం డోర్ టూ డోర్ క్యాంపెయిన్ చేపట్టాలన్నారు. గంజాయి సాగును అరికట్టడంతో పాటు ఇతర రాష్ట్రాలనుంచి వస్తున్న గంజాయి విష యంలో ఆయా ప్రభుత్వాలతో సమన్వయం చేసుకోవా లని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానానికి ఏఐ అను సంధానించి మెరుగైన ఫలితాలు రాబట్టాలని, విజిబుల్ పోలిసింగ్‌తోపాటు ఇన్విజిబుల్ పోలిసింగ్‌పైనా దృష్టి సారించాలని సూచించారు. ఇతర రాష్ట్రాల్లో అమలవు తున్న బెస్ట్ ప్రాక్టీసెస్‌పై అధ్యయనం చేయాలని, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితోపాటు మహిళా పోలీసుల సేవలను వినియోగించుకోవాలన్నారు. కేజీ నుంచి పీజీ వరకు విద్యార్థులకు అవగాహన కలిగించేలా వీడియోల ప్రదర్శనకు చర్యలు చేపడతామన్నారు.యువగళం పాద యాత్రలో గంజాయివల్ల ప్రజలు పడుతున్న బాధలు స్వయంగా చూశానని,మంగళగిరిలోనూ గంజాయి సర ఫరాపై మహిళలు పెద్దఎత్తునఫిర్యాదులు చేశారన్నారు. గంజాయి, డ్రగ్స్ దుష్పరిణామాలపై అవగాహన కల్పిం చేందుకు సెలబ్రిటీలను భాగస్వామ్యం చేస్తామన్నారు.

## ఏపీ యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ విధివిధానాలపై చర్చ

గంజాయి,డ్రగ్స్ నియంత్రణకు ఏర్పాటు చేయనున్న ఏపీ యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ విధివిధానాలపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ప్రభుత్వం ఏర్ప డిన వంద రోజుల్లో గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు చేపట్టిన చర్యలను ఈ సందర్భంగా పోలీసు ఉన్నతా ధికారులు వివరించారు. అమరావతిలో నార్కోటిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుతోపాటు, 26జిల్లాల్లో నార్కోటిక్ కంట్రోల్ సెల్స్ నెలకొల్పనున్నట్లు వెల్లడించారు. ఫిర్యా దుల కోసం 1908టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయనున్నారు.



## టెక్నాలజీ సాయంతో ఉక్కుపాదం

హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. "టెక్నాలజీ ద్వారా గంజాయి సాగు, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతాం. డ్రోన్లు, శాటిలైట్లు, జీపీఎస్ ట్రాకింగ్, బ్లాక్ చైన్ టెక్నాలజీ, ఏఐ ఆధారిత సీసీటీవీల వినియోగంతో డ్రగ్స్‌ను కట్టడి చేస్తాం. వ్యూహాత్మక చెక్ పోస్టులు.హాట్‌స్పాట్లు, ప్రత్యేక ఎన్డీపీఎస్ టీమ్ల ద్వారా గంజాయి స్మగ్లింగును అరికడతాం. టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటుచేసి గంజాయి ఆచూకీ తెలిపినవారికి ప్రభుత్వం తరపున రివార్డులు అందిస్తాం. వీధులు, విద్యా సంస్థలను కమ్మేసిన గంజాయి రక్కసిని అంతంచేస్తాం. సోషల్ మీడియా వేదికల ద్వారా యువత డ్రగ్స్‌బారిన పడకుండా అవగాహన కల్పిస్తాం. గంజాయి రవాణా జరిగేచోట్ల పటిష్ట నిఘా వ్యవస్థ ఏర్పాటు చేస్తాం. మద్యం, డ్రగ్స్ కారణంగా గత ప్రభుత్వ హయాంలో ఆత్మహత్యలు రెట్టింపయ్యాయి. సైబర్ ఇంటెలిజెన్స్ ద్వారా డ్రగ్ నెట్ వర్క్‌ను ప్రక్షాళన చేస్తాం. గంజాయికి యువత బానిస కాకుండా చేయడంలో పౌరుల భాగ స్వామ్యం అవసరం' అన్నారు. గిరిజన యువతకు గంజాయి సరఫరా చేస్తున్న నిందితులను పట్టుకునే చర్యలపై కేబినెట్ సబ్ కమిటీ భేటీలో చర్చించామని మంత్రి అనిత వెల్లడించారు.

# వడిగా విద్యుత్ అడుగులు

- ఏపీని దేశంలోనే అగ్రగామిగా నిలుపుతాం
- పెట్టుబడిదారులకు ఎన్డీయే వెన్ను దన్ను
- ఇన్వెస్టర్లతో సమీక్షలో మంత్రి గొట్టిపాటి భరోసా

అమరావతి (చైతన్య రథం): విద్యుత్‌రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నెంబర్‌వన్ స్టేట్‌గా నిలి పేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆధ్వ ర్యంలో చర్యలు తీసుకుంటున్నట్లు విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు. బుధవారం సచి వాలయంలో విద్యుత్ రంగానికి సంబంధించిన ప్రైవేట్ విద్యుదుత్పత్తి సంస్థల అధిపతులతో మంత్రి గొట్టిపాటి సమీక్ష నిర్వహించారు. సమావేశానికి దేశంలోని పున రుత్పాదక విద్యుత్ సంస్థల ప్రతినిధులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. సమావేశంలో ఏపీ జెన్ కో ఎండీ చక్రధర్ బాబు, ఏపీ ట్రాన్స్‌కో జేఎండీ కీర్తి చేకూరి తదితరులు హాజరయ్యారు.

మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... ప్రైవేట్ విద్యుదుత్పత్తి సంస్థలు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గత ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాల కారణంగా విద్యుత్‌రంగం సమస్యలు ఎదు ర్కొంటుందన్నారు. విద్యుత్‌రంగాన్ని బలోపేతం చేసేం దుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విద్యుత్ రంగంలో పెట్టుబడిదారులు, విద్యుదుత్పత్తి సంస్థలకోసం 24గంటలు తలుపులు తెరిచే ఉంటా యని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నినాదంతో ముందుకెళ్తున్నారని, ఈ విషయం గుజరాత్ వేదికగా జరిగిన పెట్టుబడిదారుల సదస్సులో ప్రకటించారని గుర్తు చేశారు. దీనిలో భాగంగానే పెట్టుబడిదారులతో సమావేశం నిర్వహించడంతోపాటు వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ముందడుగు పడిందన్నారు. సమావేశంలో పెట్టుబడి దారులు లేవనెత్తిన జనరేషన్ బేస్డ్ ఇన్సెంటివ్స్ (జీబీఐ), లేట్ పేమెంట్ సర్ చార్జ్ (ఎల్పీఎస్), ట్యాక్స్ పాస్ త్రూ (టీపీటీ), కెపాసిటీ యుటిలైజేషన్ ఫ్యాక్టర్ (సీయూఎఫ్) తదితర సమస్యలపై మంత్రి మాట్లాడుతూ.. వీటిని సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామి కవేత్తలకు ఏపీ కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024ను త్వరలోనే ప్రకటించనున్నట్లు తెలి పారు. ఈ పాలసీ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహ కరంగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వంలో విద్యుత్ కొనుగోలు ఒప్పందాల రద్దు, న్యాయస్థానాల్లో ఉన్న వ్యాజ్యాలతోపాటు పెట్టుబడిదారులు ఎదుర్కొన్న అనేక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై సమగ్రంగా సమీక్షించి పారిశ్రామికవేత్తలకు అనుకూల నిర్ణయం తీసుకుంటామని మంత్రి గొట్టిపాటి ప్రకటించారు.

ఐదేళ్ల తరువాత మొట్టమొదటిసారి విద్యుదుత్పత్తి దారులను కూటమి ప్రభుత్వం చర్చలకు ఆహ్వానిం చడంపై పెట్టుబడిదారులు హర్షం వ్యక్తం చేశారు. పెట్టుబడిదారుల సమస్యలను తెలుసుకోవడంతోపాటు ప్రభుత్వం ఇచ్చిన భరోసా, భవిష్యత్తులో పెట్టుబడి పెట్టేందుకు మనోధైర్యాన్ని నింపిందని వివిధ కంపెనీల ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు.

# బీసీల బాగే బాబు లక్ష్యం



- 'సీడ్'తో సంచార జాతుల అభివృద్ధికి పెద్దపీట
- బీసీ విద్యార్థుల విద్యకు అత్యంత ప్రాధాన్యత
- బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో సీసీ కెమెరాలు
- 100 బీసీ హాస్టళ్లలో త్వరలో రిసోర్సు సెంటర్లు
- విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ
- డ్యాష్ బోర్డులో విద్యార్థుల హెల్త్, ప్రొగ్రెస్ రిపోర్టులు
- బీసీల సంక్షేమానికి నిధులు కొరత రానివ్వబోం
- బీసీ పథకాలపై వర్క్‌షాప్‌లో మంత్రి సవిత వెల్లడి

విజయవాడ (చైతన్య రథం): బీసీల బాగే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మాత్యులు ఎస్ సవిత స్పష్టం చేశారు. బీసీ-ఏలో ఉన్న సందార జాతుల జీవన ప్రమాణాలు పెంచే సీడ్ పథకాన్ని కేంద్రం సహకారంతో అమలు చేస్తున్నామన్నారు. బీసీ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలను సీసీ కెమెరాల ద్వారా మానిటరింగ్ చేస్తామన్నారు. బీసీ కులాల చేతి వృత్తులవారికి మరింత మెరుగైన శిక్షణనిచ్చి.. ఆర్థిక చేయూత అందించేందుకు సీఎం చంద్రబాబు ప్రణాళికులు సిద్ధం చేశారన్నారు. విజయవాడలోని ఓ హెూటల్‌లో నిర్వహించిన బీసీ సంక్షేమ శాఖలో కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలుపై వర్క్‌షాప్‌లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. బీసీలకు గౌరవప్రదమైన జీవనం అందించేందుకు సీఎం చంద్రబు కార్యాచరరణ ప్రారంభించారన్నారు. ఇందుకు కేంద్రప్రభుత్వం సహకారం తీసుకుంటున్నారన్నారు. బీసీ-ఏలో ఉన్న 40సంచార జాతుల జీవన ప్రమాణాలు మెరుగుకు సీడ్ పథకాన్ని వినియోగిస్తామన్నారు. స్థిరనివాసం లేకపోవడం వల్ల సంచార జాతులకు ఆధార్, కుల, ఆదాయ ధ్రువీకరణ అందడంలేదన్నారు. దీనివల్ల ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారని మంత్రి అన్నారు. ఈ విషయం గుర్తించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంచార జాతులకు మెరుగైన జీవనం అందించడానికి సీడ్ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ముందుగా వారికి స్థిర నివాసాలు ఏర్పాటు చేయడానికి ఇళ్ల నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. సంచార జాతుల మహిళలతో స్వయం సహాయక గ్రూపులు ఏర్పాటు చేయించి... స్వయం ఉపాధి కోసం రుణాలు మంజూరు చేస్తామన్నారు. ఇందుకోసం ఇతర శాఖల అధికారులతో బీసీ సంక్షేమ శాఖాధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. సంచాచార జాతుల పిల్లలను పాఠశాలల్లో చేర్పించేలా ప్రోత్సాహించాలన్నారు. సంచార జాతుల్లో అక్షరాస్యత పెరిగితే వారిలో పేదరికాన్ని సులభంగా పారదోలవచ్చన్నారు. ఏపీలో ప్రస్తుతం ఆరు రాష్ట్రాల్లో సీడ్ పథకం అమలవుతోందని, త్వరలో మిగిలిన 20 జిల్లాల్లోనూ పథకం వర్తింపజేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. సీడ్ పథకంలో భాగంగా ఎన్ఐ-ఎంఎస్ఎంఈ ద్వారా సంచార జాతుల వారికి శిక్షణిచ్చి... గ్రూపులుగా వారితో చిన్న తరహా వ్యాపార, పరిశ్రమలు ఏర్పాటు చేసేలా ప్రోత్సాహించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు.

### బీసీ హాస్టళ్లలో రిసోర్సు సెంటర్ల ఏర్పాటు

బీసీ బిడ్డలకు నాణ్యమైన విద్యనందించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారని మంత్రి సవిత తెలిపారు. ఇందుకోసం వంద హాస్టళ్లకు, గురుకుల పాఠశాలల్లో ఎస్ఆర్ శంకరన్ రిసోర్సు సెంటర్లు ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ సెంటర్ల ద్వారా డిజిటల్ ఎడ్యుషన్ ద్వారా బోధన సాగించనున్నామన్నారు. మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులపై ఈ రిసోర్స్ సెంటర్ల ద్వారా విద్యార్థులకు నిపుణుల ద్వారా సందేహాలు నివృత్తి చేయనున్నామన్నారు. అదే సమయంలో ట్యూటర్లకు, హాస్టళ్ల టీచర్లకు కూడా డిజిటల్ కంటెంట్‌పై అవగాహన కల్పించనున్నామన్నారు.

### హాస్టళలో సీసీ కెమెరాల ఏర్పాటు..

బీసీ, గురుకుల హాస్టళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నామని మంత్రి తెలిపారు. దీనివల్ల విద్యార్థులను, హాస్టళ్ల పరిసరాలను నిరంతరం మానిటరింగ్ చేసే అవకాశం ఉంటుందన్నారు. హాస్టళ్లను బీసీ సంక్షేమ శాఖ అధికారులు తరుచూ సందర్శించాలని, విజిట్‌కు సంబంధించిన రిపోర్టును ప్రతినెలా తనకు అందజేయాలని మంత్రి ఆదేశించారు. బీసీ హాస్టళ్ల విద్యార్థులను కన్నబిడ్డల మాదిరిగా చూసుకోవాలన్నారు.

### డ్యాష్ బోర్డులో విద్యార్థుల హెల్త్, ప్రొగ్రెస్ రిపోర్టులు

బీసీ హాస్టళ్లు, గురుకులాల విద్యార్థుల ఆరోగ్యం పైనా, విద్యా ప్రగతిపైనా సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి సారించారని మంత్రి సవిత వెల్లడించారు. ప్రతి విద్యార్థి ఆరోగ్య పరిస్థితిపై రికార్డు మెయింటెయిన్ చేయాలని స్పష్టంచేశారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితుల ఆధారంగా విద్యార్థులకు వైద్యసేవలు అందించాలన్నారు. విద్యార్థులకు అందించిన వైద్య సేవలు, వాడిన మందులు వివరాలనుకూడా రికార్డుల్లో రాయాలన్నారు. విద్యార్థులు అనారోగ్యానికి గురైనప్పుడు డ్యాష్ బోర్డులో ఉన్న వివరాల ఆధారంగా సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించగలుగుతామన్నారు. విద్యార్థుల విద్యా ప్రగతికి సంబంధించిన ప్రొగ్రెస్ రిపోర్టును కూడా డ్యాష్ బోర్డులో పొందుపర్చాలన్నారు. వార్డెన్లు రాత్రి సమయాల్లో తప్పనిసరిగా హాస్టళ్లలోనే ఉండాలన్నారు. ప్రభుత్వం పేర్కొన్న మెనూను పక్కాగా అమలు చేయాలన్నారు. తాగునీటి ట్యాంకర్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి స్వచ్ఛమైన తాగునీరు విద్యార్థులకు అందించాలన్నారు. నమస్తే పథకం ద్వారా హాస్టళ్లను శుభ్ర పరచాలన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలు, ఇతర ఉద్యోగుల సేవలను కూడా వినియోగించుకోవాలని మంత్రి సూచించారు.

### అర్హులకే పథకాలు..

బీసీ కులాల్లో వృత్తులపై ఆధారపడిన వారిని గుర్తించి...వారికి మరింత నైపుణ్యం పెరిగేలా శిక్షణ ఇచ్చి...వారికి ఆదరణ పథకాలు, ఇతర సబ్సిడీ రుణాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ప్రభుత్వమిచ్చే రుణాలు, ఆదరణ పరికరాలు వృథా కాకుడదన్నది సీఎం చంద్రబాబున లక్ష్యమన్నారు. అర్హులకు అందలమన్న ప్రాతిపదికన పథకాలు వర్తింపజేయనున్నామన్నారు. ఇందుకోసం బీసీ సంక్షేమ శాఖాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, అర్హులను ఎంపిక చేయాలని మంత్రి స్పష్టంచేశారు.

### అన్ని కాంపిటీటివ్ పరీక్షలకు శిక్షణ..

అన్ని జిల్లా కేంద్రాల్లోనూ బీసీ స్టడీ సర్కిళ్లను బలోపేతం చేయనున్నామని మంత్రి తెలిపారు. ఈ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉద్యోగాలకు నోటిఫికేషన్లు పడినప్పుడుకాకుండా ముందు నుంచే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు కేటగిరీల వారీగా నిరుద్యోగులకు శిక్షణివ్వనున్నామన్నారు. అమరావతిలో సివిల్ సర్వీసు అభ్యర్థుల కోసం శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. ఇందుకోసం అమరావతిలో స్థలం కేటాయించాలని సీఎం చంద్రబాబును కోరినట్లు మంత్రి వెల్లడించారు. తాత్కాలికంగా గొల్లపూడిలో సివిల్ సర్వీసు అభ్యర్థులకు శిక్షణ అందించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

### నిధుల కొరత లేదు...

బీసీలను అన్ని విధాలా ఆదుకోడానికి సీఎం చంద్రబాబు కృత నిశ్చయంతో ఉన్నారని మంత్రి సవిత వెల్లడించారు. ఇటీవల జరిగిన సమీక్షలో బీసీ సంక్షేమ శాఖకు సీఎం చంద్రబాబునాయుడు నిధులు మంజూరు చేయాలని ఆర్థిక శాఖాధికారులను ఆదేశించారన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి రాష్ట్రానికి సంబంధించిన మ్యాచింగ్ గ్రాంట్ లు ఎప్పటికప్పుడు ఇచ్చేలా సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారన్నారు. బీసీ సంక్షేమశాఖలో నిధుల కొరత అనే మాటకు తావేలేదన్నారు. బీసీ భవన్ల నిర్మాణాలకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ పోలా భాస్కర్, డైరెక్టర్ మల్లికార్జున, ఎన్ఎం ఎంఎస్ఎంఈ డైరెక్టర్ జనరల్ స్వరూప తదితరులు పాల్గొన్నారు.



# ఆహార భద్రతపై దృష్టిపెట్టండి

- ప్రమాణాల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయండి
- అవసరమైతే.. ఎఫ్ఎస్ఎస్ఏఐతో ఒప్పందం..
- అధికారులకు మంత్రి సత్యకుమార్ ఆదేశం

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో ఆహార భద్రతా ప్రమాణాల్ని పటిష్టంగా అమలు చేసేలా తగు చర్యలు తీసుకోవాలని వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులను మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. ఆహార భద్రత విషయంలో గత ప్రభుత్వ నిర్లక్ష్యంపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టీ.కృష్ణబాబు, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మరియు ఫుడ్ సేఫ్టీ కమిషనర్ సి.హరికిరణ్ ఇతర ఉన్నతాధికారులతో ఆహార భద్రతా చట్టం అమలుపై మంత్రి సత్యకుమార్ సమీక్షించారు. గడచిన రెండు ఆర్థిక సంవత్సరాల్లో.. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో కేంద్రం విడుదల చేసిన రూ.79



కోట్లలో రూ.65 కోట్లను వినియోగించలేదని మంత్రి స్పష్టం చేశారు. ఈ నిర్వాకంతో వివిధ రకాల ఆహార పదార్థాల నాణ్యతను పరీక్ష చేసే ప్రయోగశాలల సామర్థ్యాన్ని పెంచడానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

గుంటూరు, తిరుపతి, విశాఖపట్నాలలో సమీకృత ప్రయోగశాలలు, పరికరాల కొనుగోలుకు ఉద్దేశించిన రూ.50కోట్ల కేంద్ర నిధుల్ని గత రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. విశాఖపట్నంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆధునిక మైక్రో బయాలజీ ప్రయోగశాలను ప్రారంభించినా.. గత ప్రభుత్వం దానికి అవసరమైన కనీస పరికరాల్ని ఏర్పాటు చేయలేకపోయింది. కేంద్రం రూ.13కోట్లకు పైగా నిధులిచ్చినా.. రాష్ట్ర వాటాగా గత ప్రభుత్వం ఇవ్వాల్సిన కేవలం కోటి రూపాయల్ని ఇవ్వక పోవడంతో ఈ దుస్థితి తలెత్తిందని మంత్రి అన్నారు.

ఆహార భద్రతా ప్రమాణాల అమలు విషయంలో సంబంధితవిభాగాల్లో మొత్తం 558పోస్టులు మంజూరు కాగా, 405 పోస్టులు ఖాళీగా ఉండిపోయాయి. ప్రజారోగ్యం కోసం భారీగా నియామకాలు చేశామని తరచూ చెప్పుకున్న గత ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టించినట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ చేసిన సమీక్షలో స్పష్టమైంది. వివిధ ప్రయోగశాలల్లో 138 పోస్టులు మంజూరు కాగా, 95 పోస్టులు ఖాళీగా ఉండడంపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో ఆహార భద్రతా ప్రమాణాల అమలుకోసం మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టమైన ఆదేశాలిచ్చారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియాతో వెంటనే ఒప్పందం చేసుకుని రాష్ట్రంలో ఆహార భద్రతా చట్టం అమలుకు చేపట్టాల్సిన చర్యలపై దృష్టి పెట్టాలన్నారు.

ఇందుకోసం ప్రాంతీయ, రాష్ట్ర ప్రయోగశాలల్ని పటిష్టం చేయాలని మంత్రి ఆదేశించారు. పట్టణాల్లో తాగు నీటి ప్రమాణాల నిరంతరం పర్యవేక్షణకు తగు చర్యలు చేపట్టాలన్నారు. ఆరోగ్య రక్షణ అధికారుల సంఖ్యను పెంచి ఆహారభద్రత ప్రమాణాలపై గట్టి నిఘా పెట్టాలని... ఈ దిశగా ఎఫ్ఎస్ఎస్ ఏఐతో 2024-25 సంవత్సరానికి ఎంవోయు కుదుర్చుకోవాలని మంత్రి సత్యకుమార్ ఆదేశాలిచ్చారు.

# పెట్రోల్ పోసి నిప్పుపెట్టారు..
# కేసు నీరుగారుస్తున్నారు!

- రాజీ యత్నాల్లో ఎమ్మెల్సీ అనంతబాబు అనుచరులు
- అమరావతిలో పొలం ఉందంటూ మోసం చేశారు
- రాష్ట్రంలో భూకబ్జాలపైనా వెల్లువెత్తిన అర్జీలు



అమరావతి(చైతన్యరథం): అల్లూరి జిల్లా కూనవరం మండలంలో శాఖా నాగూపై వైసీపీ నేతలు పెట్రోల్ పోసి నిప్పంటించారని.. ఒళ్లంతా సగానికి పైగా కాలి పోయినా 18శాతమే కాలినట్లు డాక్టర్ సర్టిఫికేట్ ఇవ్వడం స్థానిక పోలీసులు కూడా చిన్న కేసు పెట్టి చేతులు దులుపుకుని రాజీకి యత్నించడం వెనుక ఎమ్మెల్సీ అనంతబాబు హస్తం ఉందని.. దాడిచేసిన వారు, చేయించినవారిపై కఠినచర్యలు తీసుకుని బాధి తుడు నాగూకు న్యాయం చేయాలని కూనవరం టీడీపీ నేతలు బరపాటి ప్రకాశరావు, చెలికాని ఉమా తదిత రులు నేడు మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాం గోపాల్‌రెడ్డి, టీడీపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షులు నరసింహ ప్రసాద్‌లకు వినతి పత్రం ఇచ్చారు.

అమరావతిలో 25ఎకరాల పొలంఉందని నమ్మించి సింగరాజు పవన్‌కుమార్ అనే వ్యక్తి రూ. 1.7కోట్లు తీసుకుని మోసం చేశాడని..40మందిని మోసం చేసిన అతన్ని, అతని పార్టనర్స్ ఆస్తులు సీజ్ చేసి తమకు డబ్బులు ఇప్పించాలని అర్జీ పెట్టుకున్నాడు. ఏలూరు జిల్లా మైసన్నగూడెంలో సర్వే నెంబర్ 158లో వైసీపీ కార్యకర్త కబ్జా చేసిన 4 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని విడి పించి అంగన్వాడీ కేంద్రానికి కేటాయించాలని గ్రామ స్థుడు ఒకరు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశాడు.

ప్రకాశం జిల్లా చీమకుర్తి వాసి ముప్పరాజు విజయ శేఖర్ విజ్ఞప్తి చేస్తూ.. పామూరు మండలంలోని తమ భూములను అబ్బూరి శేషయ్య, దావా హరికృష్ణలు తప్పుడు సర్టిఫికేట్లతో ప్రయత్నించి దొరికిపోయారని, ఇప్పుడు మళ్లీ తప్పుడు సర్టిఫికెట్లతో భూములు కొట్టేసేం దుకు ప్రత్నిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

ఒకప్పుడు ఆదర్శగ్రామమైన చిన్నగుడిపాడు ప్రజలు నేడు తాగునీరు లేక అల్లాడుతున్నారని.. వర్షాలు పడితే చెరువులోకి నీరు వచ్చేలా అధికారులు చర్యలు తీసు కుని తాగునీటి సమస్యను పరిష్కరించాలని గుండపు నేని వెంకటనారాయణ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. అలాగే గ్రామంలో ఏడెకరాల బడిస్థలం కబ్జాకు గురై కుచించుకుపోయిందని,దీనిపై విచారించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

కడపజిల్లా పైడిపాలెం ప్రాజెక్టులో భూములు కోల్పో యిన బాధితులకు అన్యాయం జరిగిందని,టీడీపీ సాను కూలురుకు జరిగిన అన్యాయం సరిదిద్ది ప్యాకేజీ ఇచ్చి న్యాయం చేయాలని టీడీపీ ఫార్మర్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ ప్రకాశ్‌రెడ్డి నేతలకు అర్జీ ఇచ్చారు.

గుడ్లవల్లేరు మండలానికి చెందిన అనంత విజయ లక్ష్మి అర్జీనిస్తూ.. చెన్నూరు గ్రామంలోని తమ భూమిని అదే గ్రామవాసులు గోళ్ల గాంధీ అతని కుమారులు కౌలుకు తీసుకుని.. కౌలు ఇవ్వకుండా మచిలీపట్నం రిజిస్ట్రేషన్ ఆఫీసులో అక్రమంగా పార్టీషన్ దస్తావేజులు పుట్టించి బెదిరిస్తున్నారని, తమకు న్యాయం చేయాలని ఆమె కోరారు.

గత మూడేళ్లుగా పాసుపుస్తకం కోసం ఎమ్మార్వో ఆఫీసుచుట్టూ తిరిగినా పట్టించుకోవడంలేదని చిత్తూరు జిల్లా పి కొత్తకోట గ్రామానికి చెందిన టీ మునిలక్ష్మమ్మ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు.

రాష్ట్రంలో టైలరింగ్ వృత్తి దీన స్థితికి చేరిందని, పని దొరకక ఇబ్బంది పడుతున్నట్టు టైలర్స్ ఫెడరేషన్ మాజీ చైర్మన్ ఆకాశపు స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. స్కూళ్లలో విద్యార్థులకు బుక్స్ బ్యాగులు, షూస్‌తో పాటు సరిపడా యూనిఫామ్ క్లాత్ పిల్లలకిస్తే స్థానిక టైలర్స్‌కు ఉపాధి దొరుకుతుందని అర్జీలో విజ్ఞప్తి చేశారు.

2019 నుండి 2024వరకు ఏపీఎండీసీ అవినీతిపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులు, అధికారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొని ఆస్తులను జప్తుచేసి సంస్థకు ఇవ్వాలని మంగంపేట అవుట్ సోర్సింగ్ అండ్ టైపీ కార్మిక పోరాట కమిటీ నేడు గ్రీవెన్స్‌లో నేతలను విజ్ఞప్తి చేశారు.

ఏపీఎండీసీ కార్పొరేషన్ అభివృద్ధికి అయ్యపురెడ్డిపల్లె లో ఇళ్లను తొలగించి సుమారు 12 ఏళ్లయినా ఇంత వరకు ఇంటి స్థలాలు ఇవ్వలేదని తమకు ఇంటి స్థలాలు కేటాయించి ఇళ్లు కట్టించి ఇవ్వాలని అన్నమయ్య జిల్లా ఓబులవారి పల్లె మండలానికి చెందిన అయ్యపురెడ్డిపల్లె నిర్వాసితులు నేడు గ్రీవెన్స్‌లో వేడుకున్నారు.

కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్‌లలో విధులు నిర్వ హిస్తున్న తమను గత ప్రభుత్వం అక్రమంగా తొలగిం చిందని..తమకురావాల్సిన జీతాలు ఇవ్వలేదని, తమకు న్యాయం చేయాలని పలువురు కోస్టల్ సెక్యూరిటీ పోలీస్‌టెక్నికల్ బోర్డుసిబ్బంది గ్రీవెన్స్‌లో విజ్ఞప్తిచేశారు.

విజయవాడకు చెందిన పలువురు వరద బాధితుల కు పరిహారం అందలేదని, పేర్లు నమోదుతో పరిహారం అందించి న్యాయం చేయాలని వేడుకున్నారు. అలాగే పంటనష్టం పరిహారం అందలేని మరికొందరు వినతు లు ఇచ్చారు. విశాఖ జిల్లా కంచర్లపాలెంకు చెందిన సాయికి పుట్టుకతోనే అంధత్వముందని, పింఛన్ కోసం అభ్యర్థించాడు. కర్నూలు జిల్లా ఆదోని కార్వన్ పేటకు చెందిన బంగి గణేష్ గుండె సమస్యతో బాధపడుతూ సీఎంఆర్ఎఫ్ సాయాన్ని కోరాడు. తన తమ్ముడి అకాల మరణంతో కుటుంబ పోషణ కష్టంగా మారిందని కడప నగరానికి చెందిన మునిలక్ష్మమ్మ కారుణ్య నియా మకం కోరుతూ అర్జీ ఇచ్చారు. పలువురు నిరుద్యోగులు ఉద్యోగాలు కల్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.







## సీఎం మాత్రమే కాదు..
## చంద్రబాబు సీఈవో కూడా!

ఢిల్లీ: కేంద్ర విమానయాన మంత్రి కె రామ్మోహన్ నాయుడితో మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ ఢిల్లీలో భేటీ అయ్యారు. దేశంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు, అభివృద్ధి అంశాలపై వారిమధ్య చర్చ జరిగింది.

ఈ సందర్భంగా మోహన్ యాదవ్.. ఏపీలో కూటమి ప్రభుత్వ పరిపాలనపై సంతృప్తి వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడిని ప్రశంసించారు. ఆయన సీఎం మాత్రమే కాదని.. సీఈవో కూడా అంటూ కితాబిచ్చారు.

## 7న ఢిల్లీకి ఏపీ సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): ఏపీ సీఎం చంద్రబాబు 7న ఢిల్లీ వెళ్లనున్నారు. ప్రధాని మోదీతోపాటు పలువురు కేంద్రమంత్రులతో ఆయన భేటీ కానున్నారు. రాజధాని అమరావతికి నిధులు, మరికొన్ని ఇతర అంశాలకు కేంద్ర సాయాన్ని కోరనున్నట్టు తెలుస్తోంది. మరోవైపు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశమై.. రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై సీఎం చంద్రబాబు చర్చించనున్నారు.

## బాలాత్రిపుర సుందరి
# అలంకరణలో దుర్గమ్మ

- దర్శించుకున్న హోంమంత్రి అనిత
- చంద్రన్న పాలనలో ప్రజలు చల్లగా ఉండాలని వ్యాఖ్య

అమరావతి (చైతన్య రథం): దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా తొలిరోజున శ్రీ బాలాత్రిపుర సుందరీదేవి అలంకరణలో కొలువైవున్న విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారిని హోంమంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో హోంమంత్రికి స్వాగతం పలికారు. అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,





అమ్మవారి దర్శనాంతరం వేద పండితులు హోంమంత్రి అనితకు ఆశీర్వచనాన్ని అందజేశారు. అమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను హోంమంత్రికి ఈవో అందించారు. దేవీ శరన్నవరాత్రులలో తొమ్మిది రోజులపాటు వివిధ అలంకరణలలో దర్శనమివ్వనున్న అమ్మవారిని మొదటి రోజున శ్రీ బాలాత్రిపుర సుందరీదేవి అలంకారంలో దర్శించుకోవడం మహా భాగ్యమని హోం మంత్రి అనిత వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు హోంమంత్రి అనిత అభిలషించారు.

# వైసీపీ.. ఓ చెత్త పార్టీ

- నవరత్నాల పేరిట నవమోసాలకు పాల్పడింది
- ఎన్డీయే సక్సెస్ జీర్ణించుకోలేకే ఫేక్ ప్రచారాలు
- రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించింది.. జగన్‌రెడ్డే
- 130 సంక్షేమ పథకాలను రద్దు చేసిన ఘనత వాళ్లది
- అమ్మఒడి ఇచ్చి నాన్న బుడ్డితో లాగేయడం ప్రజలు మర్చిపోరు
- జగన్‌రెడ్డిని రాష్ట్రంనుంచి తరిమికొట్టాలి..
- మాజీమంత్రి పీతల సుజాత ధ్వజం

అమరావతి (చైతన్య రథం): నవరత్నాల పేరిట నవమోసాలకు పాల్పడిన జగన్ రెడ్డికి.. ఎన్డీయే ఏలుబడిలో ప్రజలకు జరుగుతున్న మేలు మింగుడు పడటం లేదని మాజీ మంత్రి, వినియోగదారుల రక్షణ మండలి ఛైర్మన్ పీతల సుజాత తీవ్ర స్వరంతో వ్యాఖ్యానించారు. ఐదేళ్లపాటు రాష్ట్ర ప్రజలను మోసం చేసినందుకు... తిరిగిచ్చిన రిటర్న్ గిఫ్ట్‌తో వైసీపీకి మైండ్ బ్లాంకైందని, అందుకే తప్పుడు ప్రచారాలకు తెరలేపుతున్నారని దుయ్యబట్టారు. అన్ని వ్యవస్థలను నాశనం చేసి, అన్ని వర్గాలను మోసం చేసిన జగన్‌రెడ్డిని రాష్ట్రం నుంచే తరిమికొట్టే రోజు దగ్గరపడిందన్నారు.

గత వైసీపీ పాలనలో అనేక అరాచకాలు, అకృత్యాలతో రాష్ట్రాభివృద్ధిని నాశనం చేసిన జగన్.. నేడు సిగ్గుగా నీతులు మాట్లాడటం విడ్డూరమన్నారు. ప్రజాస్వామ్యంలో ఉన్నామన్న స్పృహలేకుండా కక్ష సాధింపులకు తెగబడిన జగన్.. ప్రజా నాయకుడు చంద్రబాబును 53 రోజులు జైల్లో పెట్టాడని, చట్టాలను దుర్వినియోగం చేసి నేడు నీతులు మాట్లాడటం.. దెయ్యాలు వేదాలు వల్లించడమేనని దుయ్యబట్టారు. ఇంకా ముఖ్యమంత్రిననే భ్రమల్లో జగన్ మాట్లాడుతున్నాడు.. ఆయన పులివెందులకు ఎమ్మెల్యే మాత్రమేనన్న విషయం గుర్తెరగాలని హితవు పలికారు. 'రాష్ట్రం నెత్తిన రూ.పది లక్షల కోట్ల అప్పులబండ మోపింది జగన్. సీపీఎస్ రద్దు, జాబ్‌మేళాతో పాటు ఎన్నో హామీలను ఎగ్గొట్టిన నీతిమాలిన జగన్‌కు.. -అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఎన్డీయే ప్రభుత్వంపై మాట మాట్లాడే హక్కు లేదని పీతల సుజాత దుయ్యబట్టారు.

వైసీపీ నేతలు భూదోపిడీకి తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దుచేశాం.ప్రజలకు, రైతులకు భరోసా కల్పిచాం. నిరుద్యోగులకోసం మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగాలు భర్తీకి చర్యలు తీసుకుంటున్నాం. త్వరలోనే కానిస్టేబుళ్ల ఖాళీలను భర్తీ చేయనున్నాం. పెంచుతామని చెప్పిన పింఛన్‌ను అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.4వేలకు పెంచి ఇస్తున్నాం. ఎల్కేజీ నుండి ఇంటర్ వరకు ఫ్రీ బుక్స్ ఇస్తున్నాం. రైతులకు 48 గంటల్లో ధాన్యం డబ్బులు ఇచ్చేలా కృషి చేస్తున్నాం. గత చెత్త ప్రభుత్వం చెత్త మీద కూడా పన్నులు వేసి దోచుకుంటే.. దాన్ని ఎన్డీయే సర్కారు రద్దుచేసి ప్రజలకు మేలు చేసింది. ఇవేమీ జగన్ కళ్లకు కనిపించడం లేదా? అని నిలదీశారు.

'నాడు టీచర్స్‌ను ఎంతో ఇబ్బంది పెట్టి బ్రాందీ షాపుల వద్ద కాపాలా పెట్టిన నీచ ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది వైసీపీనే. నేడు టీచర్లను కూటమి సర్కారు గౌరవిస్తోంది. దేవాలయాల్లో అర్చకులకు జీతాలు పెంచాం. మొదటితారీఖునే పింఛన్‌లు, ఉద్యోగులకు జీతాలిస్తున్నాం. దీపం పథకం కింద దీపావళికి అక్కచెల్లెమ్మలకు గ్యాస్ సిలిండర్లు ఇవ్వనున్నాం. ఇలా వంద రోజుల్లోనే ఇచ్చిన హామీలు అమలు చేస్తూ చంద్రన్న ప్రభుత్వం మంచి ప్రభుత్వం అనిపించుకుంది. ప్రజల



పట్ల ఎంత అభిమానం, ఎంత చిత్తశుద్ధివుంటే ప్రజలే కూటమి ప్రభుత్వాన్ని మంచి ప్రభుత్వం అంటారు. ఇచ్చిన ప్రతి హామీని అమలుచేసి ప్రజల నుండి మరిన్ని మన్ననలు పొందుతాం. బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారు. నాడు వైసీపీ నేతలు పేదలు, బడుగులను మోసం చేశారు. రాజధానికోసం పోరాటం చేస్తున్న మహిళలను ఇబ్బంది పెట్టారు. డ్రోన్ కెమెరాలతో బాత్‌రూమ్‌లలో స్నానాలు చేస్తున్న ఆడవారి వీడియోలు తీయించారు. అలాంటి దుర్మార్గులు ఎన్డీయే విజయాలపై నీతిమాలిన ప్రచారాలకు పాల్పడటం సహజలేనిదని పీతల సుజాత వ్యాఖ్యానించారు.

జగన్ ఏలుబడిలో అమ్మఒడి పేరిట రూ.15 వేలు ఇస్తామని చెప్పి రూ.13 వేలిచ్చి నాన్న బుడ్డితో రూ.75 వేలు లాగేశారు. డ్రైవర్లకు పదివేలు చెప్పి.. రకరకాల ట్యాక్స్‌లు వేసి కేసులు పెట్టి ఇబ్బంది పెట్టారు. 130 సంక్షేమ పథకాలను రద్దు చేశారు. విద్య, వైద్య వ్యవస్థలను సర్వనాశనం చేశారు. పిల్లలు బడులు మానుకునే పరిస్థితి తెచ్చారు. ఆసుపత్రుల్లో సరైన వైద్యం అందలేదు. వైద్య వ్యవస్థను ఐసీయులోకి నెట్టారు. ఎస్సీ ఎస్టీ మైనార్టీల పిల్లలు ఉన్నత చదువులకోసం విదేశీ విద్యను ఇవ్వకుండా మోసం చేశారు. దళితులు, మైనార్టీలు, గిరిజనులు బడుగు బలహీన వర్గాలను దారుణంగా వంచించారు. నేడు వారి జీవితాల్లో వెలుగులు నింపబోతున్నాం. ఆసరా చేయూత పేరుతో మహిళలను మోసం చేశారు. ఉద్యోగులకు పీఆర్సీ ఇవ్వలేదు. కోటి 30లక్షల మంది అసంఘటిత కార్మికులను ఇబ్బందులకు గురిచేశారు. పంచాయతీ నిధులను సర్పంచ్‌లకు ఇవ్వకుండా, గ్రామాలు అభివృద్ధి చెందకుండా చేశారు. నేడు గ్రామాల అభివృద్ధికి పంచాయతీలకు నిధులు కేటాయించిన ఘనత టీడీపీది. నేడు అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు సమానంగా అందేలా సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు కృషి చేస్తున్నారని మాజీ మంత్రి స్పష్టం చేశారు.

అన్నక్యాంటీన్, నిరుద్యోగ భృతి,చంద్రన్న బీమాలను తొలగించి ప్రజలను ఇబ్బంది పెట్టారు. రాష్ట్రాన్ని దివాళా తీయించారు. పట్టపగలే మహిళలు బయట తిరిగే పరిస్థితి లేకుండా అత్యాచార ఆంధ్రప్రదేశ్‌గా తయారు చేసింది వైసీపీ. ల్యాండ్, శ్యాండ్, మైన్, వైన్, ఎర్రచందనం దేన్నీ వదలకుండా ప్రతిదానిలో ఘోరమైన అవినీతి చేసి రాష్ట్రాన్ని గుల్ల చేశారు. ప్రతి వస్తుపై పన్నులు వేసి ప్రజలపై పన్నుల భారం మోపారు. వాటన్నింటినీ సరిదిద్దే ప్రయత్నం కూటమి ప్రభుత్వం చేస్తోంది. ప్రభుత్వ ధనం రూపాయి కూడా వృథాకాకుండా ప్రజల సొమ్ము ప్రజలకే ఖర్చుపెట్టేలా చూస్తాం. వైసీపీ నేతలు, జగన్‌రెడ్డి చేసిన మోసాలు దోపిడీలకు వారిని రాష్ట్రం నుండి తరిమితరిమి కొట్టాలి. వైసీపీ నేతలు చేసిన పాపాలను కడుగుతూ.. ప్రజలకోసం పనిచేస్తుంటే... వైసీపీ నేతలకు ఇంకా బుద్ధి రాలేదని మాజీమంత్రి పీతల సుజాత ధ్వజమెత్తారు.

---

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు

# వైభవంగా అంకురార్పణ

- నేటినుంచి 12 వరకూ బ్రహ్మోత్సవాలు
- గతం కన్నా మిన్నగా ఏర్పాట్లు చేశాం
- టీటీడీ ఈవో జె శ్యామలరావు వెల్లడి



తిరుమల (చైతన్య రథం): కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. నవాహ్నిక సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ధ్వజారోహణానికి ముందురోజు నిర్వహించే అంకురార్పణ కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేనాధిపతి విశ్వక్సేనుల ఉత్సవం ఘనంగా జరిగింది. మాడవీధుల్లో విశ్వక్సేనుల ఊరేగింపు నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం 5.45గంటలకు బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. మీనలగ్నంలో నిర్వహించే ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి.

తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు నేటినుంచి 12 వరకు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తితిదే ఈవో జె శ్యామలరావు ప్రకటించారు. భక్తుల సౌకర్యార్థం తితిదేలోని అన్ని విభాగాల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేశామన్నారు. తిరుమల అన్నమయ్య భవనంలో గురువారం ఈవో, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్యచౌదరితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈవో శ్యామలరావు మాట్లాడుతూ.. 'నేటినుంచి 12 వరకూ శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగనున్నాయి. బ్రహ్మోత్సవాల్లో ఉదయం వాహన సేవ 8నుండి 10 గంటల వరకు, రాత్రి వాహనసేవ 7నుండి 9 గంటల వరకు ఉంటుంది. గరుడవాహన సేవ సాయంత్రం 6.30 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ విశేష ఉత్సవాలను తిలకించేందుకు విచ్చేసే భక్తకోటికి తితిదే అనేక ఏర్పాట్లు చేసింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. 5న శనివారం తిరుమల పాంచజన్యం విశ్రాంతి భవనం వెనుకవైపున రూ.13.45 కోట్లతో అత్యాధునిక పరికరాలతో నిర్మించిన వకుళమాత కేంద్రీయ వంటశాలను సీఎం ప్రారంభిస్తారు' అని శ్యామలరావు వెల్లడించారు.

శ్రీవారి ఆలయంలో భక్తుల రద్దీ దృష్ట్యా పలు ఆర్జితసేవలు రద్దు చేశారు. భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రోజుకు 7 లక్షల లడ్డూలను సిద్ధం చేస్తారు. భక్తుల సౌకర్యార్థం లడ్డూ కౌంటర్లను 65 ఏర్పాటు చేశారు. వయోవృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులు తదితర ప్రత్యేక దర్శనాలను రద్దు చేశారు. బ్రేక్ దర్శనం స్వయంగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే పరిమితం చేశారు. గరుడసేవ రోజు అక్టోబరు 8న బ్రేక్ దర్శనాలు పూర్తిగా రద్దు చేశారు. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు 1.32 లక్షల రూ.300ల దర్శన టికెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచారు. తిరుపతిలో ప్రతిరోజూ సర్వదర్శనం టోకెన్లు 24 వేలు అందుబాటులో ఉన్నాయి. ఇక అంగప్రదక్షిణ టోకెన్ల రద్దు చేశారు. శ్రీవారి ఆలయం, ఇతర ముఖ్యమైన ప్రాంతాల్లో ఉద్యానవన, విద్యుత్ విభాగాల ఆధ్వర్యంలో శోభాయమానంగా అలంకరణలు చేపట్టారు.

### భద్రతా ఏర్పాట్లు

దాదాపు 1250 మంది తితిదే నిఘా మరియు భద్రతా సిబ్బంది, 3900మంది పోలీసు సిబ్బంది విధుల్లో ఉంటారు. అదేవిధంగా 151మంది డీఎంఎఫ్‌డిలతో పటిష్టంగా భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. గరుడసేవకు ప్రత్యేకంగా 1200మంది పోలీసులతో అదనపు భద్రత కల్పిస్తున్నారు. ఆలయ మాడ వీధులు, ఇతర ప్రాంతాల్లో 2,775 సీసీ కెమెరాల ద్వారా కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి పర్యవేక్షిస్తారు. పిఏసి - 4లోని సెంట్రల్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో వీడియోవాల్ ద్వారా పలు ప్రాంతాల్లో భద్రతను పర్యవేక్షిసారు. సెంట్రల్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో భద్రతా సిబ్బందితోపాటు వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది భక్తులనుండి ఎప్పటికప్పుడు ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. హోంగార్డులు, ఎన్‌సీసీ విద్యార్థులు, ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది, అగ్నిమాపక పరికరాలతో కూడిన సిబ్బంది, గజ ఈతగాళ్లను ఏర్పాటు చేశారు. భక్తులు భద్రతాపరమైన సమస్యలు ఎదుర్కొన్నప్పుడు టోల్ ఫ్రీ నంబరు 155257కు ఫిర్యాదు చేయవచ్చు. శ్రీవారి సేవా సదన్ వద్ద 4 అదనపు లగేజీ సెంటర్లు ఏర్పాటు చేశారు.

### ఇంజనీరింగ్ విభాగం ఏర్పాట్లు

లక్షలాది భక్తులు వాహనసేవలు వీక్షించేందుకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో గ్యాలరీలు సుందరంగా తీర్చిదిద్దారు. తిరుమలలో 9 రోజులపాటు పని చేసేందుకు 28 స్క్రీన్లు ఏర్పాటు చేశారు. గరుడసేవ నాడు వాహనసేవను తిలకించేందుకు మాడ వీధులు, భక్తుల రద్దీ ఉన్న మ్యూజియం, వరాహస్వామి విశ్రాంతి గృహం, అన్నదానం కాంప్లెక్స్, రాంభగీచా విశ్రాంతి గృహం, ఫిల్టర్ హౌస్ ఇతర ప్రాంతాల్లో కలిపి 28 పెద్ద డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నారు. తిరుమలలోని పలు కూడళ్లలో భక్తులకు అందుబాటులో స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టారు. భక్తులను ఆకట్టుకునేలా శ్రీవారి ఆలయం, జిఎన్‌సి ప్రాంతాల్లో దేవతామూర్తుల ప్రతిరూపాలతో విద్యుద్దీపాలంకరణలు. తిరుమలలోని అన్ని కూడళ్లలో ప్రత్యేకంగా విద్యుత్ అలంకరణలు చేపట్టారు. రేడియో బ్రాడ్‌కాస్టింగ్ ద్వారా తిరుమల, నడకమార్గాల్లో తెలుగు, తమిళం, కన్నడం, హిందీ, ఇంగ్లీషు భాషల్లో భక్తులకు ఎప్పటికప్పుడు తాజా సమాచారం అందిస్తారు. తిరుమలలోని వివిధ ప్రాంతాల్లో 9 వేల వాహనాలకు సరిపడా పార్కింగ్ ఏర్పాట్లు చేశారు.

# దుర్గమ్మ ఉత్సవాలు విజయవంతం చేద్దాం




- రెవెన్యూ, పోలీస్, దేవాదాయ శాఖల మధ్య సమన్వయమే కీలకం
- దేవదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

విజయవాడ (చైతన్య రథం): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం సన్నిధిలో సామాన్య భక్తుల సంతృప్తికర దర్శనం కోసం సమగ్రమైన ఏర్పాట్లు చేశామని దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. దేవీ నవరాత్రుల ఉత్సవాలను గురువారం సమాచార మంత్రి కొలుసు పార్థసారథితో కలిసి ప్రారంభించారు. అనంతరం మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ తాను ఇప్పుడే దేవాలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో ప్రత్యక్షంగా పర్యటించానన్నారు. భక్తుల దర్శనం కోసం ఏర్పాటుచేసిన క్యూ లైన్లు, సురక్షిత మంచినీటి పంపిణీ కేంద్రాలు, పారిశుధ్య ఏర్పాట్లువంటి అంశాలలో జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. భక్తులు తొక్కిసలాటకు గురికాకుండా అప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆలయ కార్య నిర్వహణ అధికారిని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో బాధ్యతలు నిర్వహిస్తే ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కావన్నారు. ప్రధానంగా గత ఏడాది తలెత్తిన సమస్యలను గుర్తించి ఆయా సమస్యలు పునరావృతం కాకుండా దేవాదాయ శాఖ అధికారులు వివిధ విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించామన్నారు. తొమ్మిది రోజులు నిర్వహించే నవరాత్రి ఉత్సవాల్లో లక్షల సంఖ్యలో భక్తులు ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చేవారికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా మౌలిక వసతులు కల్పించామని మంత్రి వివరించారు. దర్శనం కోసం ఏర్పాటుచేసిన ఐదు క్యూలైన్లలో రెండు క్యూ లైన్లు సామాన్య భక్తుల ఉచిత దర్శనం కోసం, వంద రూపాయల టికెట్ల ద్వారా దర్శనానికి ఒక వరుస, 300 రూపాయల దర్శనానికి ఒక వరుస, మూడవది 500 రూపాయల క్యూ లైన్లుగా ఏర్పాటు చేశామన్నారు. దర్శనార్థం వచ్చే భక్తులు కొండకింద ఉన్న అన్నదాన భవనంలో అన్న ప్రసాదాలు స్వీకరించాలన్నారు.

రాష్ట్రం సుఖ సంతోషాలతో పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం తరఫున మూలా నక్షత్రం రోజు 9వ తేదీ మధ్యాహ్నం రెండు మూడు గంటల మధ్య సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని మంత్రి అన్నారు. ఉత్సవాలకు రాష్ట్ర గవర్నర్, హైకోర్టు జస్టిస్‌లను సైతం కుటుంబ సమేతంగా దర్శించుకోవాలని తామే స్వయంగా ఆహ్వానించినట్లు మంత్రి అన్నారు. ఈరోజు నుంచి ఉత్సవాలు ముగిసేంతవరకు తొమ్మిది రోజులు దుర్గా ఘాట్‌వద్ద కృష్ణమ్మకు నవ హారతులు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ముంబాయికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త సౌరబ్ గౌర్ వజ్ర కిరీటాన్ని బహుకరించారు. కడప జిల్లాకు చెందిన సీఎం రమేష్ అమ్మవారి అలంకార నిమిత్తం వజ్రాభరణం, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన హైమావతి సూర్యకుమారి ఆంజనేయ స్వామి విగ్రహానికి వజ్రాల నత్తు, బొట్టు బహూకరించారు. భక్తులు బహూకరించిన వజ్రాభరణాలను శుక్రవారం అమ్మవారికి అలంకరించనున్నట్లు తెలిపారు.

సమాచార, గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి దేవాదాయ శాఖ మంత్రితో కలిసి శ్రీ దుర్గా భవాని నామ సంకీర్తనలు ఆడియో క్యాసెట్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు నవరాత్రి ఉత్సవాల తొమ్మిది రోజులు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. వివిధ శాఖల ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి భక్తుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కె.ఎస్ రామరావు మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులు నిరంతరం ప్రతి ఒక్క భక్తుడు సంతృప్తికరమైన దర్శనం చేసుకునేందుకు అవసరమైన చర్యలను తీసుకుంటున్నారని వివరించారు.



# ఇసుక సరఫరాకు ప్రత్యేక కార్యాచరణ

- వర్షాకాలం తరువాతనుంచీ ప్రణాళిక అమలు
- అక్టోబరు 15నుంచి అందుబాటులోకి 108 రీచ్‌లు
- 70 లక్షల మెట్రిక్ టన్నుల స్టాకు సిద్ధం
- త్వరలో పర్యావరణ మదింపు కమిటీ నియామయం
- త్వరితగతిన ఎన్జీటీ కేసుల పరిష్కారానికి కృషి
- గనులు, భూగర్భ శాఖ ముఖ్య కార్యదర్శి మీనా



అమరావతి (చైతన్య రథం): వర్షాకాలం తర్వాత ఇసుక సరఫరా కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నట్లు రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ చీఫ్ కమిషనర్, అబ్కారీ, గనులు, భూగర్భ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా వెల్లడించారు. ఇసుక లభ్యతను పెంచడానికి 2024 అక్టోబరు 1న జారీ చేసిన జీవో 59 ప్రకారం పట్టా భూముల నుండి ఇసుక తవ్వకాలకు కూడా అనుమతి ఉందన్నారు. 2024 అక్టోబర్ 15నుండి స్టాక్‌యార్డులు, డి-సిల్టేషన్ పాయింట్లు, రీచ్‌ల ద్వారా ఇసుక డిమాండ్‌ను తీర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. 70 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో 108రీచ్‌లు మాన్యువల్ పద్ధతులను ఉపయోగించి పనిచేయించటం వల్ల, అక్టోబర్ 15నుండి అన్ని జిల్లాల్లో సరఫరా గణనీయంగా పెరుగుతుందన్నారు. ఫిబ్రవరి 2023లో జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ ఇసుక రీచ్‌లకు సంబంధించి పర్యావరణ అనుమతులను రద్దుచేసి, సెమీ మెకనైజ్డ్ మైనింగ్ కోసం పబ్లిక్ హియరింగ్‌లను తప్పనిసరి చేసిందన్నారు. 2024 జూన్‌కి ముందు ఇవి ఎలాంటి విచారణకు నోచుకోలేదని, ఫలితంగా ఎటువంటి పురోగతి లేకుండా పోయిందన్నారు. ఈ రీచ్‌లను వినియోగంలోకి తీసుకువచ్చేలా కార్యాచరణ కోసం ప్రభుత్వం చర్యలు ప్రారంభించగా, 2024 జూన్ తరువాత 18 పబ్లిక్ హియరింగ్‌లను పూర్తి అయ్యా యని, మరో 32 పురోగతిలో ఉన్నాయని మీనా వివరించారు. రాష్ట్ర పర్యావరణ మదింపు కమిటీ నిర్మాణాన్ని పూర్తిచేసి, మరియు అదనపు రీచ్‌లను అమలులోకి తీసుకురావటానికి పర్యావరణ శాఖతో కలిసి పని చేయనున్నామన్నారు.

## వర్షాకాలంలో ఇసుక తవ్వకాలపై పరిమితి

వర్షాకాలంలో ఇసుక మైనింగ్ కార్యకలాపాల పరిమితి కారణంగా, జూలై నుండి ఇసుక సరఫరాకు అప్పటికే ఉన్న నిల్వలు మాత్రమే ఆధారమయ్యాయని ముఖేష్ కుమార్ మీనా వివరించారు. వర్షాకాలం ముగిసే వరకు నదీగర్భాల్లో రీచ్‌లు పనిచేయకపోవడం వల్ల స్టాక్‌యార్డుల సంఖ్య జూలైలో 86 నుండి 14కి తగ్గినా, 58 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో 20 డి-సిల్టేషన్ పాయింట్‌లు అవసరమైన అనుమతులు మంజూరు చేయటంతో ఆగస్టు 15 నుండి జలవనరుల శాఖ ఆధ్వర్యంలో అవి పని చేస్తున్నాయని మీనా పేర్కొన్నారు.

## ఇసుక కోసం ఆన్‌లైన్ పోర్టల్

2024 సెప్టెంబర్ 19న ముఖ్యమంత్రి ఏపీ సాండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ని ప్రారంభించగా, ఇది ఇసుక బుకింగ్, డెలివరీ కోసం డిజిటల్ పరిష్కారాన్ని అందించే మొట్టమొదటి పోర్టల్‌గా ఉందని మీనా తెలిపారు. ఆన్‌లైన్ బుకింగ్‌ను సులభతరం చేస్తూ, డెలివరీ స్లాట్‌లను నిర్దేశిస్తూ, ఇ-పర్మిట్‌లను జారీ చేస్తుందన్నారు. వినియోగదారుల సౌలభ్యం కోసం వివిధ స్లాట్‌లుగా విభజించబడిన సరఫరా సామర్థ్యం మేరకు బుకింగ్‌లు వారానికోసారి విడుదల చేస్తున్నామన్నారు. ప్రభుత్వం పత్రికా ప్రకటన ద్వారా ఇసుక బుకింగ్‌లను ప్రారంభించే నిర్దిష్ట సమయాన్ని ప్రకటిస్తుందని, ఇది వినియోగదారులందరికీ మంచి సమాచారం అందిస్తుందని, ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఇసుకను బుక్ చేసుకోవడానికి సమాన అవకాశాలు కల్పిస్తుందన్నారు.

## అక్రమ మైనింగ్, రవాణా నియంత్రణ

ఇసుక అక్రమ రవాణా, తవ్వకాలను నిరోధించటానికి జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్‌లను బలోపేతం చేశామని, ప్రజలకు తక్కువ ధరలతో ఇసుకను అందుబాటు ధరలకు పొందేలా అన్ని వ్యవస్థలను పటిష్టం చేస్తున్నామని మీనా స్పష్టం చేసారు. ఇసుక రవాణా చేసే అన్ని వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ తప్పనిసరి చేయగా, కేటాయించిన మార్గం నుండి వైదొలగిన వాహనంను బ్లాక్ లిస్ట్ చేసేలా ఏర్పాట్లు చేసామన్నారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా అన్ని ఆర్డర్‌లు ధృవీకరించబడుతున్నాయని, ఇసుకను నిల్వ ఉంచడం లేదా తిరిగి విక్రయించడంవంటి వాటికి పాల్పడిన రవాణాదారులు జరిమానాలను ఎదుర్కొంటారన్నారు.

## ఉచిత ఇసుక సరఫరా

గత ప్రభుత్వ హయాంలో ఇసుక కార్యకలాపాలను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించగా, పర్యావరణ నిబంధనలకు విరుద్ధంగా ఈ కార్యకలాపాలు జరిగాయి. సుప్రీం కోర్ట్ , నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ దీనిని తీవ్రంగా పరిగణించి, అక్రమ తవ్వకాలను నిలిపివేయాలని, ప్రతినెలా తీసుకున్న చర్యల నివేదికలను సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. జూన్ 2024లో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, జూలై 8న ఉచిత ఇసుక సరఫరా విధానాన్ని ప్రవేశపెట్టారు. పర్యావరణ నిబంధనలకు పూర్తిగా అనుగుణంగా ఇసుక సరసమైన ధరలకు అందుబాటులో ఉండేలా చూడటం ఈ కార్యక్రమం లక్ష్యం. ఇసుక కార్యకలాపాలను ప్రైవేట్ ఏజెన్సీల నుంచి స్వాధీనం చేసుకుని జిల్లా కలెక్టర్ల నేతృత్వంలోని జిల్లా స్థాయి ఇసుక కమిటీలకు అప్పగించారు.

వినియోగదారులు కేవలం కార్యాచరణ ఖర్చులు, చట్టబద్ధమైన రుసుములకు మాత్రమే చెల్లిస్తా రు. దీనికి విరుద్ధంగా, మునుపటి పాలన ప్రభుత్వం వాటాగా టన్నుకు రూ.275 వసూలు చేసింది. ఉచిత ఇసుక పాలసీ కింద 86సరఫరా కేంద్రాల్లో జూలై 8 నుంచి ఇసుక సరఫరా ప్రారంభమైంది. ఇప్పటి వరకు 28.07లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను సరఫరా చేశారు. ప్రస్తుతం వివిధస్టాక్‌యార్డుల వద్ద 4.2లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక సరఫరాకు అందుబాటులో ఉంది.

# అసోం రామ్స్‌పై అధ్యయనం





- మంత్రి ఆధ్వర్యంలో ఉన్నతాధికార్ల పర్యటన
- అసోం పబ్లిక్ వర్క్స్ డిపార్టెమెంట్‌తో భేటీ
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన అధికార్లు
- నేడూ కొనసాగనున్న బృందం పర్యటన

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో రహదారుల ఆస్తి నిర్వహణా వ్యవస్థ పనితీరు పరిశీలనకై రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలికసదుపాయాల మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అసోంలో పర్యటించారు. రెండురోజుల పర్యటనలో భాగంగా గురువారం మంత్రి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతస్థాయి ప్రతినిధుల బృందం.. అసోం పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ స్పెషల్ కమిషనర్ అండ్ సెక్రటరీ చంద్రశర్మ, అసోం పీడబ్ల్యూడీ సెక్రటరీ పబన్‌తెరంగ్ ఇతర పీడబ్ల్యూడీ ఉన్నతాధికారులను కలిశారు.

ఈ సందర్భంగా అసోం రాజధాని గౌహతిలోని బ్రహ్మపుత్ర గెస్ట్‌హౌస్‌లో అసోం పబ్లిక్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో.. రహదారుల ఆస్తుల నిర్వహణ వ్యవస్థ అమలు తీరుతెన్నులను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా రాష్ట్ర బృందానికి వివరించారు. యాజమాన్య నిర్వహణ విధానంలోని అనుభవాలు, తలెత్తే సమస్యలు, ఎదుర్కొనే తీరుపై ఇరు రాష్ట్రాల అధికారులు చర్చించారు.

గత రెండు దశాబ్దాలుగా అసోం ఆర్ అండ్ బీ శాఖ తీసుకుంటున్న చర్యల ద్వారా వచ్చిన గణనీయమైన మార్పులను ఆ రాష్ట్ర అధికారులు వివరించారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, ప్రధాన జిల్లా రహదారులు మరియు గ్రామీణ రహదారులు అన్నీ కలిపి.. మొత్తంగా అసోం రాష్ట్ర రహదార్ల వ్యవస్థ సుమారుగా 66,203 కి.మీమేర ఉంది. అస్సాం ప్రభుత్వం రాష్ట్ర రహదారులు మరియు భవనాల శాఖకు అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. ముఖ్యంగా ఆ రాష్ట్ర బడ్జెట్‌లో దాదాపుగా రూ.10 వేల కోట్లు ఆర్ అండ్ బీ శాఖకు కేటాయింపులు చేస్తున్నారు. ఇది రాష్ట్ర బడ్జెట్‌లో దాదాపుగా 7 శాతం. ఈ విధంగా అసోం ప్రభుత్వం ఆ రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తూ ఆదర్శప్రాయంగా నిలుస్తోంది.

దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న భారత మాల పథకం తరహాలోనే అసోంలో మౌలిక సదుపాయాల కల్పన ద్వారా త్వరితగతిన అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ఆ రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ "అసోం మాల" అనే ప్రతిష్టాత్మక ప్రాజెక్టును చేపట్టింది. అసోంలో ధీర్ఘకాలిక పనితీరు ఆధారంగా మెయింటెనెన్స్ కాంట్రాక్టులు ఐదేళ్ల వ్యవధికి చేపట్టడం జరిగింది. మల్టిమోడల్ లాజిస్టిక్ పార్కు ప్రాజెక్టును సైతం అసోం ప్రభుత్వం చేపట్టింది. అలాగే రోడ్ల నిర్మాణంలో భూసేకరణ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు నేరుగా భూముల కొనుగోలు విధానాన్ని అసోం ప్రభుత్వం అమలు చేస్తోంది. ముఖ్యంగా అసోం ప్రభుత్వం రోడ్ల ఆస్తుల నిర్వహణ విధానంను అత్యాధునిక పద్ధతిలో అమలు చేస్తోంది. ఈ పర్యటనలో మంత్రితో పాటు ఆర్ అండ్ బీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, రిటైర్డ్ స్పెషల్ సీఎస్ శ్యామ్‌బాబు, ఆర్ అండ్ బీ ఈఎన్‌సీ నయిముల్లా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ముమ్మాటికీ అది కల్తీ నెయ్యే!

- వైసీపీ పాపంలోని నిజాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి
- ఏఆర్ ఫుడ్స్ ఉత్పత్తి సామర్థ్యం నెలకు 16 టన్నులు మాత్రమే
- అందుకు తితిదే టెక్నికల్ టీం రిపోర్టే సాక్ష్యం..
- మరి, 6 నెలల్లో వెయ్యి టన్నుల నెయ్యి ఎలా ఇచ్చారు?
- దీనికి మాజీ సీఎం జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలి
- ఏఆర్ ఫుడ్స్ నెయ్యి స్టోరేజీ ట్యాంకు సామర్థ్యం 6 టన్నులు
- 16 టన్నుల కెపాసిటీ ట్యాంకర్లను ఎలా నింపారు?
- తితిదేకు ఇచ్చిన నెయ్యి ఏఆర్ ఫుడ్స్‌లోనే ఉత్పత్తి కాలేదు..
- మరి, ఆ నెయ్యి ఏ కల్తీ కేంద్రాలనుంచి తెచ్చారో తేల్చాలి?
- దోపిడీ కోసమే ఏఆర్ ఫుడ్స్‌ని అడ్డుపెట్టుకున్న వైసీపీ
- కల్తీ నెయ్యి పాపులను త్వరలోనే బయటపెడతాం
- మీడియాతో తెదేపా జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిరామ్




అమరావతి (చైతన్య రథం): కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి సంపదను దోచుకునేందుకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం టీటీడీని జంతువుల కొవ్వు కలిసిన కల్తీ నెయ్యితో అపవిత్రం చేసింది. ప్రపంచవ్యాప్తంగా శ్రీవారి భక్తుల మనోభావాలను జగన్ సర్కార్ దెబ్బతీసి,దని తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆగ్రహించారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. కల్తీ నెయ్యి సరఫరాకు సంబంధించిన కీలక డాక్యుమెంట్లను మీడియా ముందు పట్టాభిరామ్ ప్రదర్శించారు.

'తితిదేలో గత ప్రభుత్వం క్షమించరాని పాపం చేసింది. ఏఆర్ డెయిరీని అడ్డుపెట్టుకుని స్వామివారి ప్రసాదం లడ్డూ తయారీలో కలుషిత నెయ్యిని వైసీపీ తెలిసే వాడి క్షమించరాని పాపం చేసింది. వాళ్ల పాపంతో కోట్లాది హిందువుల మనోభావాలను దెబ్బతీశారు. మరిన్ని ఆధారాలు ఇప్పుడు ప్రజల ముందు పెడుతున్నా. 10లక్షల కిలోల స్వచ్ఛమైన ఆవు నెయ్యి సరఫరా కాంట్రాక్టు ఏఆర్ ఫుడ్స్ కంపెనీకి వైసీపీ ప్రభుత్వం ఇచ్చింది. ఈ కాంట్రాక్టు విలువ రూ.31.98కోట్లు' అని పట్టాభి వివరించారు.

మే 15, 2024న వైసీపీ ప్రభుత్వం ఏఆర్ ఫుడ్స్ డెయిరీకి టీటీడీ పర్చేజ్ ఆర్డర్ ఇచ్చింది. టెండర్ పిలిచింది మార్చి 12న. ఫైనల్ చేసింది మే 8న. పర్చేజ్ ఆర్డర్ ఇచ్చింది మే 15న. అగ్రిమెంట్ చేసుకుంది జూన్ 11న. చంద్రబాబు సీఎంగా బాధ్యతలు తీసుకునే ఒక్కరోజు ముందు అగ్రిమెంట్‌ను పకడ్బందీగా వైసీపీ ప్రభుత్వం చేసింది. టీటీడీకి నెయ్యి సరఫరా చేయాలంటే ఆ సంస్థను టీటీడీ టెక్నికల్ కమిటీ వెళ్లి పరిశీలించి రిపోర్టు ఇవ్వాలి. 2023 నవంబర్ 8న ఒక టీటీడీ టెక్నికల్ టీమ్ ఏఆర్ ఫుడ్స్ కంపెనీ పరిశీలనకు వెళ్లింది. ఏఆర్ డెయిరీ సంస్థ 2022 -2023లో ఏడాదికి 14,940కిలోలు (14.9టన్నులు) మాత్రమే బల్క్‌గా సరఫరా చేసినట్లు టెక్నికల్ టీమ్ నిర్ధారించింది.

## 6 నెలల్లో 100 టన్నులు ఉత్పత్తి సామర్థ్యమున్న సంస్థ

వెయ్యి టన్నులు సరఫరా చేయడం ఎలా సాధ్యం?

ఏఆర్ ఫుడ్స్ డెయిరీ కంపెనీ ఉత్పత్తి సామర్థ్యం నెలకు సుమారు 16 టన్నులు మాత్రమే. దీని ప్రకారం చూస్తే 6 నెలలకు దాదాపు 100టన్నుల నెయ్యి మాత్రమే ఏఆర్ డెయిరీ ఉత్పత్తి చేయగలదు. కానీ 6నెలల్లో ఏఆర్ డెయిరీ టీటీడీకి వెయ్యి టన్నుల నెయ్యి సరఫరా చేసేందుకు కాంట్రాక్టు ఇచ్చారు. ఏఆర్ ఫుడ్ సంస్థకు వెయ్యి టన్నుల నెయ్యి సరఫరా చేసే కెపాసిటీ లేదని తెలిసినా వైసీపీ ప్రభుత్వం ఎందుకిచ్చింది? సత్యమేవ జయతే అని చెబుతున్న వైసీపీ నేతలు టీటీడీ టెక్నికల్ కమిటీ రిపోర్టును కూడా సత్యమేవ జయతే అని ట్వీట్లు, సోషల్ మీడియాలో పోస్టులు జగన్మోహన్ రెడ్డి పెట్టించాలి. ఏఆర్ ఫుడ్స్ కంపెనీ ప్రొడక్షన్ ఏడాది కాలంలో అక్టోబర్ 2022 నుండి సెప్టెంబర్ 2023 వరకు ఆవునెయ్యి 16,300కేజీలు (16.3టన్నులు) నుండి 16,900కేజీలు (16.9టన్నులు) నెలకు ఉత్పత్తి చేశారు. అంటే సుమారు 16 టన్నులు మాత్రమే ప్రతినెలా ఉత్పత్తి చేసే సామర్థ్యమున్న సంస్థకు 6నెలల్లో వెయ్యి టన్నుల నెయ్యి ఇవ్వాలనే కాంట్రాక్టును వైసీపీ ప్రభుత్వం ఇచ్చింది. ఏఆర్ ఫుడ్స్ కంపెనీ నెయ్యి స్టోరేజీ ట్యాంకు కెపాసిటీ 6 టన్నులు మాత్రమే. టీటీడీకి సరఫరా చేసే ఒక్కో నెయ్యి ట్యాంకర్ కెపాసిటీ 16 టన్నులు. కేవలం 6 టన్నుల స్టోరేజీ ట్యాంకు కెపాసిటీ ఉన్న ఏఆర్ ఫుడ్స్ డెయిరీ 16 టన్నులు కెపాసిటీ ఉన్న నెయ్యి ట్యాంకర్లను ఎలా నింపగలదు? అవకాశం లేదు. ఏఆర్ ఫుడ్స్ కంపెనీకి 6 నెలల్లో వెయ్యి టన్నుల నెయ్యిని ఉత్పత్తి, సరఫరా, నిల్వ చేసే సామర్థ్యం లేదని టీటీడీ టెక్నికల్ కమిటీ ఇచ్చిన నివేదిక రుజువు చేస్తుంది.

## ఏఆర్ ఫుడ్స్ డెయిరీ సరఫరా చేసిన నెయ్యి మొత్తం కల్తీనే

ఏఆర్ డెయిరీ టీటీడీకి 8 ట్యాంకులు నెయ్యిని సరఫరా చేసింది. వాటిలో 4 ట్యాంకులు పంపితే వాడారు. మిగిలిన 4 ట్యాంకులను టీటీడీ వెనక్కి పంపించింది. జూన్ 4, 2024న ఏఆర్ ఫుడ్స్ నుండి టీటీడీకి మొదటి నెయ్యి ట్యాంకర్ (ఏపీ 26 టీసీ4779) దిండిగల్ నుండి బయలు దేరింది. ఈ లారీ జూన్ 12, 2024న తిరుమలలోని టీటీడీకి చేరింది. దిండిగల్ నుండి తిరుమలకు కేవలం 500 కిలోమీటర్ల దూరం మాత్రమే. ఈ దూరం ప్రయాణించడానికి 8 రోజుల ప్రయాణం పడుతుందా? 8 రోజులపాటు ఈ లారీ ఎక్కడెక్కడ తిరిగి కల్తీ నెయ్యిని తీసుకువచ్చింది? జూన్ 11న ఏఆర్ ఫుడ్స్ నుండి బయలుదేరిన 2వ నెయ్యి ట్యాంకర్ 20న (10రోజులకు) టీటీడీ ఇన్ గేటుకు చేరింది. 24 జూన్ 2024న స్టోరేజీ ప్లేస్‌కు వెళ్లింది. 19 జూన్ 2024న మూడవ ట్యాంకర్ ఏఆర్ ఫుడ్స్ నుండి బయలుదేరి 25 జూన్ 2024న (7రోజులకు) టీటీడీకి చేరింది. జూన్ 27న బయలుదేరిన 4వ ట్యాంకర్ జూలై 4న (8రోజులకు) ఇన్ గేట్‌లోకి వచ్చింది. జూలై 12న స్టోరేజీ ప్రాంతానికి చేరింది. ఒక్కరోజులో టీటీడీకి ఏఆర్ ఫుడ్స్ నుండి రావాల్సిన నెయ్యి ట్యాంకర్లు వారం నుండి 10రోజుల పాటు ఎక్కడెక్కడ తిరిగి కల్తీ నెయ్యి తెచ్చి శ్రీవారి ప్రసాదాలను కల్తీ చేశారో జగన్మోహన్ రెడ్డి, వైసీపీ పేటీఎం బ్యాచ్ ట్వీట్‌లు చేయాలి. ఏఆర్ ఫుడ్స్ కంపెనీ టీటీడీకి అవసరమైనంత నెయ్యి ఉత్పత్తి, సరఫరా చేసే సామర్థ్యం లేక, తమ ట్యాంకర్లను వివిధ ప్రాంతాలకు పంపి, కల్తీ నెయ్యిని ట్యాంకర్లలో నింపి, తిరుమలకు తీసుకొచ్చేందుకు 8 రోజుల సమయం పట్టిందా? ఏఆర్ ఫుడ్స్ సరఫరా చేసిన కల్తీ నెయ్యి వెనుక ఎవరెవరి హస్తం ఉందో నిగ్గు తేల్చడానికే మా ప్రభుత్వం సిట్ వేసింది. సుప్రీం కోర్టు మార్గదర్శకాలతో సిట్ విచారణను వేగవంతం చేసి దోషులను కఠినంగా శిక్షిస్తాం.

## టీటీడీ ఇచ్చిన రిపోర్టుపై వైసీపీ అబద్ధాలు

తిరుమలకు సేకరించే నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందో, లేదో కనుక్కునేందుకు వాడే ఫ్యాటీ యాసిడ్ టెస్ట్ పరికరాలు లేవు అని టీటీడీ ల్యాబ్ రిపోర్టు ఇచ్చింది. ఈ కారణంతో నెయ్యిని ఎన్డీడీబీకి పంపించామని టీటీడీ చెబుతుంటే, దాన్ని జగన్, వైసీపీ బ్యాచ్ వక్రీకరించి ప్రజలకు అబద్ధాలు చెబుతున్నారు. ఏఆర్ డెయిరీకి కాంట్రాక్టును కుట్రపూరితంగా కట్టబెట్టడం తప్ప, మరేంటి అని ప్రశ్నిస్తున్నాం. ఏఆర్ డెయిరీని తెరమీద పెట్టి, తప్పుడు బిల్లులు సృష్టించి, వేరే ప్రాంతాల్లో కల్తీ నెయ్యిని తీసుకువచ్చే కుట్రలో భాగంగానే నేడు వైసీపీ చేసిన కుట్ర బట్టబయలైంది. టీటీడీకి వచ్చిన నెయ్యి ఏఆర్ డెయిరీ సొంత ప్లాంట్‌లో తయారు కాలేదు.

## వైసీపీ నేతలు దోచుకున్నదంతా కక్కించేందుకే సిట్

వైసీపీ ప్రభుత్వం స్వామివారి సొమ్ము వందలకోట్లు దోచుకుతినేందుకు ఇంతటి పాపానికి పాల్పడ్డారు. వైవీ సుబ్బారెడ్డి హయాంలో స్వామివారి ప్రసాదానికి వాడే పలు ఆహార పదార్థాలపై ఎంత దోచుకుతిన్నారో మేం త్వరలోనే నిజాలు నిగ్గు తేలుస్తాం. చంద్రబాబు ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం చేసిన పాపాలను పరిహారం చేసేందుకు కృషి చేస్తోంది. దిద్దుబాటు చర్యలు చేపట్టింది. భక్తులు ఎవరూ ఆందోళన పడొద్దు. నేడు నందిని నెయ్యితో శుద్ధమైన నెయ్యి తెప్పించి ప్రసాదాలు తయారు చేయిస్తున్నాం. భక్తులు కూడా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పాపాలు చేసిన ఎవరినీ వదిలిపెట్టం. భూమన కరుణాకర్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డితో పాటు వాళ్లు ఏర్పాటు చేసుకున్న నెట్ వర్క్ ముఠా మొత్తాన్ని టీటీడీ నుండి బయటకు పంపించి టీటీడీ పవిత్రతను కాపాడతాం. ఈ విషయంలో ఎంతటి స్థాయి ఉద్యోగినైనా ఉపేక్షించేది లేదు. టీటీడీని సంపూర్ణంగా ప్రక్షాళన చేసి, భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఉండేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటాం. తన పాలనలో జరిగిన పాపాలను కూడా జగన్మోహన్ రెడ్డి గమనించాలని కోరుతున్నాం' అని పట్టాభి అన్నారు.

# అబద్ధాల చక్రవర్తి జగన్‌కు ఎవ్వరూ సాటిరారు!



అబద్ధం ఓ అందమైన నిజం. ఇందుకు ప్రతిరూపమే మాజీ సీఎం జగన్‌రెడ్డి. నోరు విప్పితే ఆగవు అసత్యాలు. అబద్ధాలు, అసత్యాలలో లేరెవ్వరూ ఆయనకు సాటి. రాష్ట్రంలో తన కోటలకు బీటలు వారబోతున్నాయని, కనుమరుగుకు చేరువవుతున్నానని గ్రహిస్తున్న జగన్‌రెడ్డి తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అందుకే కూటమి ప్రభుత్వంపై బురద జల్లడం, విషం చిమ్మడం, లేనిది ఉన్నట్లు.. ఉన్నది లేనట్లు అబద్ధాలు చెప్పడంలో రారెవ్వరూ తనకు సాటి అని నిరూపిస్తున్నారు. అహంకార, నిరంకుశ పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి ప్రజల చేతిలో ఘోర ఓటమి చెంది కూడా తనది ప్రజామోద పాలన అంటూ అబద్ధాలు చెప్పడానికి జగన్‌రెడ్డి వెనుకాడటం లేదు. జగన్మోసాలను, అబద్ధాలను ప్రజలు విపులంగా విశ్లేషించుకోవాలి. నిత్యం జగన్ చెబుతున్న అబద్ధాలను అర్థం చేసుకోవాలి. అబద్ధం చెబితే అన్నం పుట్టదేమోకానీ ఓట్లు మాత్రం పడి తీరతాయనే సూక్ష్మాన్ని జగన్‌రెడ్డి గుర్తించాడు. అందుకే నోరు తెరిచి నిజం చెప్పడం తెలియని ఆయన అనర్గళంగా అబద్ధాలు చెబుతూ ప్రజలను వంచిస్తున్నారు. ప్రజా జీవితంలో కొన్ని అబద్ధాలు సహజమే కానీ జగన్ జీవితం అంతా అబద్ధాలే.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంపై నాలుగు నెలల్లోనే ప్రజా వ్యతిరేకత ఏర్పడిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు మోసాలతో ప్రజల్లో ఆగ్రహావేశాలు వెల్లువెత్తుతున్నాయని వైసీపీ అనుబంధ సంఘాల సమావేశంలో జగన్‌రెడ్డి అలవాటైన అబద్ధాలతో చెలరేగిపోయారు. ప్రభుత్వం తిరోగమనంలో ఉందని, నాలుగునెలలైనా ఇంతవరకూ సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ లేవని, అన్ని విషయాల్లో చంద్రబాబు ప్రభుత్వం విఫలమైందని, ఫీజు రీయింబర్స్ మెంట్, ఆస్పత్రులు, ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా వంటి ప్రజారోగ్య కార్యక్రమాలు నిలిచిపోయాయని, మూడునెలల్లో లక్షన్నర పింఛన్లు తగ్గించారని, పరిపాలనను పక్కనపెట్టి దేవుడికే ఆగ్రహం తెప్పిస్తున్నారని, ఇష్టం వచ్చినట్లు దొంగ కేసులు పెట్టి రెడ్‌బుక్ పరిపాలన సాగిస్తున్నారని, శాంతిభద్రతలు క్షీణించాయని, విజయవాడలో వరద నష్టాన్ని అంచనా వేయలేని దుస్థితిలో ఉన్నారని కూటమి ప్రభుత్వంపై అబద్ధాలతో విషం కక్కారు జగన్‌రెడ్డి. అబద్ధాలు ప్రచారం చేసి రాజకీయంగా బతకడానికి అలవాటు పడిన జగన్‌రెడ్డికి జనం ఘోరీ కట్టినా బుద్ధి రావడం లేదు. రాష్ట్ర ప్రజలు ఇంకా తన అబద్ధాలు నమ్ముతారనే భ్రమలో బతుకుతున్నాడు జగన్‌రెడ్డి. రాజకీయ డ్రామాలు రక్తికట్టించడంలో ఆయన అభినవ నటుడు. అధికారం కోల్పోయిన నాలుగు నెలలకే అధికారం కోసం అలమటిస్తూ తాను లేకపోవడం వల్లనే ప్రజలకు కష్టాలు వచ్చినట్లు జగన్ మాట్లాడుతుంటే రోతగా ఉం ది. ఆయన ఉన్న ఫళంగా ప్రజా సమస్యలపై, హామీల అమలుపై మొసలి కన్నీరు కార్చగానే ప్రజలు ఆయన వెంట పరుగులు తీస్తారు అనుకుంటున్నారు.

బడుగు, బలహీన వర్గాల ప్రజలను జగన్ ఉద్ధరించాడట. వ్యవసాయం, విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాలలో పురోగతి సాధించాడట. మారీచుణ్ణి మించిన మాయావి తనంతో జనాన్ని ఏమారుస్తున్నారు. బూటకపు హామీలతో బురిడీ కొట్టించి అధికారంలోకి వచ్చిన జగన్ ఇచ్చిన హామీలన్నింటికీ పంగనామాలు పెట్టారు. నవరత్నాలు అంటూ కొండ త రాగం తీసి అధికారంలోకి వచ్చి నవరత్నాల అమలులో నైవేద్యం పెట్టి చేతులు దులుపు కున్న విషయం ప్రజలు మర్చిపోలేదు. తాను ఏదో రాష్ట్రం కోసం జీవితాన్ని దారపోసినట్లు, ప్రజలను ఎంతో ఉద్ధరించినట్లు అబద్ధాలతో మభ్యపెట్టాలని చూస్తున్నారు. జగన్ పరిపాల న అంత అద్భుతం అయితే ప్రజలు రెండు పంగనామాలు మాత్రమే ఎందుకు పెట్టారో సమాధానం చెప్పాలి. జనాన్ని పీడించి జనం చేతిలో చావుదెబ్బ తిన్న తరువాత కూడా ఆయనలో మార్పు రావడం లేదు. అధికారం ఇస్తే ఆంధ్రప్రదేశ్ అంతా అలికి ముగ్గులు పెడతానన్న జగన్ విధ్వంస పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తం అయింది. అయినా ఏదో జనాన్ని ఉద్ధరించినట్లు బాధపడిపోవడం రోతగా ఉంది. ఇప్పుడు అధికారం కోల్పోయిన నాలుగు నెలలకే కూటమి ప్రభుత్వంపై నిందలు వెయ్యడం మొదలుపెట్టారు. ఎన్నికల్లో ప్రజలు జగన్ రెడ్డిని బండకేసి బాదినా బుద్ధిరావడం లేదు..తానూ ఏదో పవిత్రంగా పాలన చేసినట్లు, ఇప్పుడే శాంతి భద్రతలు అదుపు తప్పినట్లు మాట్లాడం సిగ్గుచేటు. జగన్ రెడ్డి ఇక నీవు ఏది చెప్పినా జనం నమ్మరు. నీ శకం ముగిసింది. ఐదేళ్లు జరిగింది అక్షరాలా మారణ హోమం. ప్రజాస్వామ్య విలువలకు పాతరేసి నిర్దాక్షిణ్యంగా మారణకాండ జరపడాన్ని ఏమ ని సమర్థించుకుంటావు జగన్‌రెడ్డి. శాంతిభద్రతలపై జగన్ మాట్లాడుతుంటే వినడానికే రోతగా లేదా? శవాలతో రాజకీయాలు చేసే మీ విష సంస్కృతికి ప్రజలు ఇచ్చిన తీర్పే మొన్నటి గుణపాఠం అని ఇంకా అర్థం చేసుకోలేకపోవడం మీ కర్మ.

జనవంచనలో జగన్ మించిన ఘనులు లేరు. అన్నీ సంక్షేమ పథకాలు పాత వాటి స్థానంలో రూపొందించినవే. ఎన్నికల ముందు వివిధ వర్గాల ప్రజలకు భేషరతు హామీలు, పథకాలు ప్రకటించి అధికారంలోకి వచ్చాక అనేక నిబంధనలు విధించి వీలు అయినంత మేర లబ్ధిదారుల సంఖ్యను కుదించి ఆ మేరకు ఖర్చు తగ్గించుకున్నారు. జగన్ ప్రభుత్వం అమలుచేసిన ప్రతి పథకం అరకొరే తప్ప ఏ పథకం కడుపు నింపేదికాదు. అవసరం తీర్చేది కాదు. ప్రజలకు వెండి గిన్నె చూపించి ఆధికారంలోకి వచ్చాక వారి ముందు వెలితి గిన్నెపెట్టారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించిన 28 పథకాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి నాలుగునెలలు అయినా నిండక ముందే జగన్ బండలు వేయడం అత్యంత దారుణం. తనకు తప్ప ముఖ్యమంత్రి పదవిలో కొనసాగే అర్హత మరెవ రికీ లేదని జగన్‌రెడ్డి ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. తాను అధికారంలో ఉన్న ప్పుడు రాష్ట్రంలో ఎటుచూసినా అభివృద్ధి జరిగిపోయినట్లుగా, ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవిస్తున్నట్లుగా, తానూ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసినట్లుగా, ఈ వందరోజుల్లోనే రాష్ట్రం వల్లకాడు అయినట్టుగా జగన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. పరిపాలన చేయడం తనకు తప్ప మరెవరికీ చేతకాదని జగన్ అనుకుంటున్నారు కానీ ప్రజలు మాత్రం జగన్ ముఖ్యమంత్రిగా పనికిరాడని ఆయన ప్రభు త్వాన్ని పాతాళంలో పాతరేశారు. తనకు ప్రజలు పంగనామాలు పెట్టినందుకు ఆత్మ పరిశీలన చేసుకోకుండా ఆత్మవంచన చేసుకుంటున్నారు. తాను చెప్పే కట్టుకథలు, అబద్ధా లను ఎంతో కొంతమంది నమ్మకపోతారా అన్నది జగన్ ఆశ. గతంలో కూడా ఆ అబద్ధాలు నమ్మడం వల్లనే ప్రజలు ఆయనకు అధికారం కట్టబెట్టారని ఆయన నమ్మకం. కానీ ఐదేళ్ల భ్రష్ట పాలనను ప్రజలు ఇప్పట్లో మరచిపోరు. నరరూప రాక్షసుడు హిట్లర్ ఓటమి భరిం చలేక ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పుడు యావత్ ప్రపంచం ఊపిరి పీల్చుకుంది. ఇప్పుడు నయా ఫాసిస్టు, నిలువెల్లా విషం నింపుకున్న జగన్‌రెడ్డి కూడా ఓటమి తట్టుకోలేక ప్రభుత్వం పై బండలు వేస్తున్నారు. జగన్ ఎన్నికల్లో ఓటమి తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. నాజీ నియంతను ఓడించి కూటమి ప్రభుత్వానికి అద్భుత విజయం అందిం చారు ప్రజలు.



నీరుకొండ ప్రసాద్

# సంక్షోభం నుంచి అభివృద్ధి దిశగా...

## ఇది మన మంచి ప్రభుత్వం

రాష్ట్రాభివృద్ధిని గాలికొదిలి నిరంకుశత్వం, ఆరాచకత్వం,అవినీతిపాలనతో ఐదేళ్ల ప్రభుత్వాన్ని విధ్వంసం దిశగా నడిపించారు జగన్‌రెడ్డి. దాని ఫలితమే గత ఎన్నికల్లో వైసీపీ 11సీట్లతో ఘోర ఓటమి. ఐదేళ్ల జగన్‌రెడ్డి ప్రభుత్వ విధ్వంస పాలనకు చరమగీతం పాడి కూటమి ప్రభుత్వాన్ని గద్దెనెక్కించారు ప్రజలు. ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ దారి తప్పిన వ్యవస్థలను గాడిన పెడుతూ చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమం దిశగా పాలనను పరుగులు పెట్టిస్తున్నారు. 100రోజుల్లోనే కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని చూరగొంది.

### 100 రోజుల్లో అభివృద్ధి దిశగా అడుగులు

జగన్‌రెడ్డి అభివృద్ధిని విస్మరించి సంక్షేమంపేరుతో ఓట్ల రాజకీయానికి తెరలేపారు.రాష్ట్రాన్నిఅప్పుల ఊబిలోకి నెట్టారు.ప్రభుత్వఖజానా మొత్తం ఖాళీచేసి లక్షల కోట్ల అప్పు మిగిల్చి వెళ్లారు. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అప్పుల ఊబిలోకి కూరుకుపోయిన రాష్ట్రాన్ని గాడిన పెట్టేందుకు తనవంతు కృషిచేస్తున్నారు.ఆర్థికపరిస్థితి సహకరించకున్నా సంక్షేమ పథకాల విషయంలో ఏ మాత్రం వెనుకాడ లేదు. ఇచ్చినహామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ మాట నిలబెట్టుకుంటున్నారు. ఇప్పటికే పింఛన్ల పెంపుతో అవ్వాతాతల్లో ఆనందం నింపారు. డీఎస్సీ నోటిఫికేషన్‌తో నిరుద్యోగుల్లో ఆశలు చిగురింపజేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో భూకబ్జా కోరుల నుంచి ఉపశమనం కల్పించారు.అన్న క్యాంటీన్లతో పేదల కడుపు నింపుతున్నారు.దీపావళి నుంచి ఏటా 3 ఉచిత గ్యాస్ సిలిండర్ పథకానికి శ్రీకారం చుట్టనున్నారు.జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన 100రోజుల్లో కేవలం పింఛన్ రూ.250పెంపు తప్పితే చేసిందేమీ లేదు.కానీ కూటమి ప్రభుత్వం 100రోజుల పాలన,సూపర్‌సిక్స్ హామీల అమలుపై జగన్‌రెడ్డి, నీలి మీడియా దుష్ప్రచారం చేస్తూ బురద రాజకీయాలు చేస్తూనే ఉంది.

### నాడు సరుకుల్లో కోత... నేడు తక్కువ ధరకే పంపిణీ

2014-19 టీడీపీ ప్రభుత్వ హయాంలో రేషన్ బియ్యంతోపాటు కందిపప్పు, ఉప్పు, నూనె, చింత పండు తదితర సరుకులు రేషన్ దుకాణాల్లో పంపిణీ చేసింది. వైసీపీ ప్రభు త్వం అధికారంలోకి వచ్చాక అన్నింటికీ కోత పెట్టి కేవలం బియ్యం మాత్రమే ఇచ్చింది. దీంతో పేదలు,మధ్యతరగతి ప్రజలు మార్కెట్లో అందుబాటులో ధరలకు కొనుగోలు చేయలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తిరిగి కూటమి ప్రభుత్వం వచ్చాక తెల్లరేషన్ కార్డు ఉన్న వారికి తీపి కబురు చెప్పింది. మార్కెట్లో కిలో కందిపప్పు సుమారుగా రూ.200, పంచదార రూ.50 ఉండగా రేషన్ దుకాణాల్లో కందిపప్పు రూ.67, పంచదార రూ.17 లకే అందించేందుకు శ్రీకారం చుట్టారు. దీంతో సుమారుగా 1.48కోట్ల మంది రేషన్‌కార్డు దారులకు లబ్ధి చేకూరుతుంది. 2014-2019 టీడీపీ ప్రభుత్వంలో ప్రతి పేద పండుగ జరుపుకోవాలన్న ఉద్దేశంతో ముఖ్యమైన పండుగలవేళ రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుక,సంక్రాంతి కానుకల పేరుతో సరుకులను ఉచితంగా పంపిణీ చేయగా జగన్‌రెడ్డి మాత్రం నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ, నా అక్కచెల్లెమ్మలు, అవ్వాతాతలంటూ భజన చేసి అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని రద్దు చేసి పేదల ఆశలపై నీళ్లు చల్లారు. పండుగల వేళ వారి ఉసురుపోసుకున్నారు. నేడు కూటమి ప్రభుత్వం వాటిని తిరిగి ప్రవేశపెట్టే ఆలోచనలో చేస్తుందని అంటున్నారు.

### సన్నబియ్యమంటూ రేషన్ మాఫియాకు జగన్‌రెడ్డి శ్రీకారం

2019ఎన్నికల ప్రచారంలో రేషన్‌కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం అందిస్తామని జగన్‌రెడ్డి హామీ ఇచ్చి ప్రజలను మభ్యపెట్టారు. తీరా అధికారంలోకి వచ్చాక ప్లేటుఫిరాయించారు.అసెంబ్లీ సాక్షిగా తాము ఎక్కడా సన్న బియ్యం సరఫరా చేస్తామని ఎక్కడా చెప్పలేదంటూ మడమ తిప్పేశారు. అది అటుంచితే కాకినాడ పోర్టు కేంద్రంగా రేషన్ బియ్యం మాఫియాకు తెరలేపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ వ్యవహారానికి చెక్ పెట్టింది. చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి బియ్యం అక్రమ రవాణాపై నిఘా పెట్టి అరికట్టారు.

### చంద్రబాబుది సంక్షేమం.. జగన్‌ది కుటిల రాజకీయం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ప్రజల నుంచి వస్తున్న ఆదరణను ఓర్వలేక జగన్‌రెడ్డి నీలి మీడియాలో రోత రాతలతో విష ప్రచారం చేయిస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వంపై రోజుకొక కట్టుకథ అల్లుతూ కుటిల, శవ రాజకీయాలకు తెరలేపాడు. జగన్ ప్రభుత్వం హయాంలో అన్నిరకాలుగా నష్టపోయిన ప్రజలు వారి దుష్ప్రచారాలను నమ్మే స్థితిలో లేరు సరికదా వారి తీరు చూసి ఇంకా బుద్ధి మారలేదంటూ ఛీకొడుతున్నారు. వరద బాధితులకు సాయమందించకపోగా రాజకీయాలకు తెరలేపిన ఆ పార్టీ నాయకులను తరిమికొట్టిన ఘటనే ఇందుకు నిదర్శనం. నీలి మీడియా సాయంతో ఎన్ని కుతంత్రాలు చేసినా చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధే ధ్యేయంగా ముందుకుసాగుతోంది.

- సాయికల్యాణ్, అనలిస్ట్

# సీఎం చంద్రబాబుతోనే స్వర్ణాంధ్ర-2047 సాకారం

- జిల్లా కలెక్టర్ ఆనంద్ అధ్యక్షతన స్వర్ణాంధ్ర-2047 విజన్ వర్క్‌షాప్
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి తదితరులు
- రాష్ట్ర భవిష్యత్తుకు విజన్ ప్లాన్ ఒక అద్భుత అవకాశం
- ప్రధాని నరేంద్రమోడీ, సీఎం చంద్రబాబు సారధ్యంలో అభివృద్ధికి బాటలు



నెల్లూరు (చైతన్యరథం): ప్రధాని నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబునాయుడు విజన్ దేశాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళతాయని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. స్వర్ణాంధ్ర-2047 సాకారం చంద్రబాబుతోనే సాధ్యమని ఆయన వెల్లడించారు. నెల్లూరులోని కస్తూర్బా కళా క్షేత్రంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధ్యక్షతన నిర్వహించిన స్వర్ణాంధ్ర-2047 విజన్ వర్క్‌షాప్‌లో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. వివిధ శాఖల అధికారులు స్వర్ణాంధ్ర -2047లో భాగంగా జిల్లా అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, అనుసరించాల్సిన విధానాలపై వివరించారు. ఆయా శాఖల పరిధిలో ఉన్న అవకాశాలను ప్రెజెంట్ చేశారు. ఆయా శాఖలపై పలువురు మేధావులు, ఎన్‌జీవోలు, ప్రజా సంఘాల నాయకులు పలు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధికి కీలకమైన స్వర్ణాంధ్రప2047 విజన్ వర్క్‌షాప్ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచనలకు ప్రతిరూపమే స్వర్ణాంధ్ర-2047 మిషన్ అని చెప్పారు. దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన వికసిత్ భారత్-2047లో భాగంగా సీఎం చంద్రబాబు స్వర్ణాంధ్ర-2047 మిషన్‌కు పెద్దపీట వేశారన్నారు. 2047కు మనకు స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు అవుతుందని, అప్పటికి మన దేశం, రాష్ట్రం సంపూర్ణ అభివృద్ధి సాధించాలన్నారు. ప్రధాని మోడీ మన దేశాన్ని 2047కు ప్రపంచంలో మూడు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా తీర్చిదిద్దేందుకు వికసిత్ భారత్-2047ను అమలు చేస్తున్నారని, 2047 సంవత్సరానికల్లా దేశం 30 ట్రిలియన్ డాలర్ల జీడీపీ సాధించిన దేశంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముందుకెళుతోందన్నారు. రాబోయే 25 ఏళ్లలో దేశం సంపూర్ణ వృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తున్నామని వివరించారు. దేశాభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించుకున్నారని, అందుకు స్వర్ణాంధ్ర - 2047 మిషన్‌ను తీర్చిదిద్దుతున్నారన్నారు. నేడు మనం చూస్తున్న హైదరాబాద్ మహా నగరం చంద్రబాబు విజన్‌కు నిదర్శనమని కొనియాడారు. ఇండస్ట్రియల్ కారిడార్లు, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులు, సరకు రవాణా టెర్మినళ్లతో సహా రాష్ట్రమంతటా మల్టీ-మోడల్ కనెక్టివిటీని అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు ప్రణాళికలు రూపొందిస్తున్నారని తెలిపారు. వివిధ రంగాల్లో నైపుణ్యాలను పెంచి 100 శాతం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఇందుకు ఎంపీగా నా సహాయ సహకారాలు అన్నివిధాలా ఉంటాయని తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం మరింత ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సూచనలు, సలహాలు తప్పకుండా ఇంప్లిమెంట్ చేసేలా చూస్తామని అన్నారు.

ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మాట్లాడుతూ... విజన్ ప్రణాళిక ద్వారా 2047 నాటికి ఉదయగిరి నియోజకవర్గ రూపురేఖల్లో మార్పు తీసుకువస్తామన్నారు. జిల్లాలో ఉదయగిరి ప్రాంతాన్ని, పారిశ్రామికంగా టూరిజం పరంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఉదయగిరి నియోజక వర్గంలో 325 దేవాలయాలు ఉన్నాయని, అవన్నీ కూడా శిథిలావస్థలో ఉన్నాయని, రాబోయే రోజుల్లో దేవాలయాలను అభివృద్ధి చేసి టూరిజం ప్రాంతంగా తయారు చేయడానికి విజన్ తయారు చేయాలని ఆయన అధికారులను కోరారు. ఉదయగిరి నియోజక వర్గంలో పేద ప్రజలకు నాణ్యమైన విద్యను వైద్య సౌకర్యాలను అందించే విధంగా డాక్యుమెంటరీ తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ చైర్ పర్సన్ పొట్లూరి స్రవంతి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పటం గ్రామంలో రక్షిత మంచినీటి పథకం ప్రారంభం

- స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన నందం అబద్ధయ్య
- మంత్రి లోకేష్ పిలుపు మేరకు మంచినీటి పథకం ఏర్పాటు చేసిన దివీస్ ల్యాబరేటరీస్
- దివీస్ ల్యాబరేటరీస్, మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్థులు



తాడేపల్లి (చైతన్యరథం): విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపు మేరకు దివీస్ ల్యాబరేటరీస్ సహకారంతో ఇప్పటం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రక్షిత మంచినీటి పథకాను పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య గురువారం ప్రారంభించారు. రక్షిత మంచినీటి పథకం ఏర్పాటు చేసిన దివీస్ ల్యాబరేటరీస్ వారిని, అందుకు కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శంకరశెట్టి పిచ్చియ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి నందం అబద్ధయ్య మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ నియోజకవర్గ ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంతో పాటు పలు చోట్ల సొంత నిధులతో రక్షిత మంచి నీటి పథకాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గ్రామ స్వరాజ్యం అంటే ఎలా ఉంటుందో ఇప్పటం గ్రామాన్ని చూస్తే అందరికి అర్థమవుతుందన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ఆర్కే రోడ్ల వెడల్పు పేరుతో కక్ష సాధింపు చర్యలకు పాల్పడినట్లు తెలిపారు. మంత్రి నారా లోకేష్ ఇప్పటం గ్రామాన్ని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తారని చెప్పారు. జగన్ గ్రామాలను అభివృద్ధి చేయకపోగా ఈ రాష్ట్రాన్ని రూ.10 లక్షల కోట్లు అప్పుల పాలు చేశారని మండిపడ్డారు. తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు మాట్లాడుతూ... 100 రోజుల్లో కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు.

వరదల సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వృద్ధులకు ఒకేసారి వెయ్యి పెంచి రూ.4వేలు పింఛన్, దివ్యాంగులకు రూ.6వేలు చొప్పున పింఛన్ క్రమం తప్పకుండా అందిస్తున్నట్లు చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడుపై ఉన్న నమ్మకంతో ఆయన పిలుపు మేరకు వరద బాధితులకు సహాయం కోసం సీఎంఆర్ఎఫ్‌కు రూ. 400 కోట్లు దాతలు విరాళాలు ఇచ్చినట్లు తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 400 గ్రామాలకు రూ. 4 కోట్లు విరాళం ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, గ్రామ టీడీపీ, జనసేన అధ్యక్షులు శంకరశెట్టి పిచ్చియ్య, గాజుల రాంబాబు, బొర్రా కృష్ణ వందన, కాట్రగడ్డ మధుసూదనరావు, ఈపూరి బాబు, సాదు చంద్రశేఖర్, జముదుగాని మహేంద్ర, కాటూరి నాగేశ్వరరావు, లంగోత్ నరసయ్య, గాజుల నగేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి నారా చొరవతో ఊపందుకున్న గడ్డి తొలగింపు పనులు

- కరకట్ట మార్గంలో రోడ్డుకు ఇరువైపుల ఉన్న గడ్డి, పిచ్చిమొక్కలు తొలగింపు
- మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో గత ఐదు రోజులగా కొనసాగుతున్న పనులు

తాడేపల్లి (చైతన్యరథం): మంగళగిరిలో పరిసరాల పరిశుభ్రతకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో నియమించిన కార్మికులు గత ఐదు రోజులుగా తాడేపల్లి మండలం ఉండవల్లి కరకట్టపై రోడ్డుకు ఇరువైపుల ఏపుగా పెరిగిన గడ్డి, పిచ్చి మొక్కలను తొలగిస్తున్నారు. అలాగే గురువారం నాడు సీఎం నివాసం వద్ద పరిసర ప్రాంతాలలో పెరిగిన గడ్డిని తొలగించారు. టీడీపీ నాయకులు దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తున్నారు. గడ్డి, పిచ్చిమొక్కలు తొలగింపుకు మంత్రి నారా లోకేష్ సొంతంగా 5 గడ్డి తొలగింపు మిషన్ల కొనుగోలుతో పాటు ఐదుగురు కార్మికులను నియమించి నియోజకవర్గంలో రోడ్లకు ఇరువైపులా గడ్డి, పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి నారా లోకేష్‌ను అభినందిస్తున్నారు.

## గుంటూరుకు ఔటర్ రింగ్

- వినుకొండ - గుంటూరు వరకు నాలుగు లైన్ల హైవే
- అమరావతికి కనెక్టివిటీతో నూతన ప్లాన్
- 5-6 నెలల్లో ప్రారంభించేలా చర్యలు
- ఎన్. హెచ్. ఏ. ఐ అధికారులతో సమీక్షలో పెమ్మసాని



గుంటూరు (చైతన్యరథం): 'ఉమ్మడి గుంటూరు జిల్లాలో వినుకొండ టూ గుంటూరు వచ్చే నేషనల్ హైవే నాలుగు లైన్ల విస్తరణకు చర్యలు చేపట్టాం. అధికారులు అమరావతికి కనెక్టివిటీతో నూతన ప్లాన్ సిద్ధం చేశారు. ఇది పూర్తయితే గుంటూరుకు మరో ఔటర్ రింగ్ రోడ్డులా మారుతుంది.' అని రూరల్ డెవలప్ మెంట్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరులోని స్థానిక కలెక్టరేట్‌లో గల వీడియో కాన్ఫరెన్స్ హాలులో నేషనల్ హైవేస్ అధికారులతో పెమ్మసాని గురువారం సమీక్షించారు. అనంతరం కలెక్టర్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గుంటూరు జిల్లాలో రెండు నేషనల్ హైవేస్ ఉన్నాయని, ఒకటి ఈస్టర్న్ బైపాస్ నేషనల్ హైవేస్-16 అని, మరొకటి వినుకొండ - గుంటూరుకు గతంలో నాలుగు లైన్ల హైవే నిర్మాణానికి ప్లాన్ రూపొందించారని, దీనిని అమరావతికి కనెక్టివిటీతో సరికొత్త ప్లాన్ రూపొందించారని చెప్పారు. 25 కిలోమీటర్లు పెరిగినప్పటికీ కొత్త ప్లాన్ చాలా బాగుందని, గుంటూరుకు మరో ఇన్నర్ రింగ్ రోడ్డుగా ఉపయోగపడుతుందని ఆయన వెల్లడించారు. దీనికి సంబంధించి అగ్రికల్చర్ ఎన్ ఓ సీ, ల్యాండ్ ఎక్విజేషన్ వంటి అంశాలపై చర్చించామని తెలిపారు.

### అన్ని శాఖల సమన్వయంతో ముందడుగు

అన్ని శాఖల సమన్వయంతో ప్రాజెక్టును 5 - 6 నెలల్లో వర్క్ ప్రారంభిస్తే రెండేళ్లలో పూర్తి చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, బూర్ల రామాంజనేయులుతో పాటు కలెక్టర్ నాగలక్ష్మి, పలు శాఖాధికారులు అధికారులు పాల్గొన్నారు.

# ఆటోడ్రైవర్లకు అండగా ఉంటాం

◆విజయవాడలో ఆటోస్టాండ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్



విజయవాడ (చైతన్యరథం): ఆటోడ్రైవర్లకు ఏ చిన్న ఇబ్బంది వచ్చిన వారికి అండగా ఉండేది ఒక్క తెలుగుదేశం పార్టీయేనని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. వైసీపీ ప్రభుత్వం అమరావతిని నిర్లక్ష్యం చేయడం వల్ల మొదటిగా నష్టపోయింది ఆటో డ్రైవర్లేనని, ఇప్పుడు చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చారని అమరావతి వేగంగా అభివృద్ధి చెందుతుందని ఇక ఆటోడ్రైవర్లకు మంచి రోజులు వచ్చినట్లేనని చెప్పారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని రమేష్ ఆసుపత్రి దగ్గర ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర అమరావతి ఆటోస్టాండ్ ప్రారంభోత్సవం గురువారం ఉదయం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై ఆటోస్టాండ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ... ప్రయాణికులు వెళ్ళాలనుకున్న గమ్యస్థానాలకు సురక్షితంగా తీసుకువెళ్లేది ఆటోడ్రైవర్లేనని అన్నారు. 30 సంవత్సరాల క్రితం విజయవాడ నగరానికి వచ్చి వివిధ ప్రాంతాలకు వెళ్ళాలనుకునే వారు చాలా భయపడేవారని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పరిస్థితిల్లో పూర్తిగా మార్పు తీసుకువచ్చారన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం పథకాన్ని అమలు చేయడం వల్ల ఆటోడ్రైవర్లు నష్టపోతారని వైసీపీ నాయకులు ప్రచారం చేస్తున్నారని అందులో వాస్తవం లేదన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్న రాష్ట్రాల్లో ఆటో డ్రైవర్లకు ఏవిధమైన ఇబ్బంది లేదన్నారు. అలాంటి ఇబ్బందులు ఏమైనా ఉంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందుగానే గుర్తించి ఆటోడ్రైవర్ల జీవనోపాధికి ఏవిధమైన ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటారని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. కార్మికులకు అండగా ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేసే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీయేనని అన్నారు. ఏ చిన్న ఇబ్బంది వచ్చినా ఆటోడ్రైవర్లకు తాము అండగా ఉంటామని చెప్పారు.

టీఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు మాట్లాడుతూ... టీఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఆటోస్టాండ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. వైసీపీ నాయకులతో ఏడాదిగా ఇబ్బందులు పడుతున్నామని టీఎన్టీయుసీలోకి వస్తామని చెప్పడంతో ఆహ్వానించామని చెప్పారు. తూర్పు నియోజకవర్గంలోని ఒక మంచి నాయకుడు గద్దె రామమోహన్ హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా ఉన్నారని మనమందరం ఆయనకు అండగా ఉండాలన్నారు. అమరావతి ఆటోస్టాండ్ కు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, రాయవరపు అశోక్, నూతక్కి రామ్మోహన్, మొకర అదిబాబు, మిరియాల సుబ్రమణ్యం, జాస్తి శ్రీను, ఎస్, షరీఫ్, లోడంగి రమేష్, వాజా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# గళ్ళా మాధవి చొరవతో బాధితునికి సి-పాప్ కృత్రిమ శ్వాస యంత్రం

◆అందించిన రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెంటెనియల్

గుంటూరు (చైతన్యరథం) : గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి చొరవతో ఊపిరితిత్తుల వ్యాధితో ఇబ్బందిపడుతున్న వెంకటేష్‌కు రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెంటెనియల్స్ వారు సి -పాప్ కృత్రిమ శ్వాస యంత్రం అందజేశారు. స్థానిక గుంటూరు శ్రీనివాసతోటలో నివాసం ఉంటున్న యర్రబోతుల వెంకటేష్ కొన్ని సంవత్సరాలుగా ఊపిరితిత్తుల వ్యాధితో ఇబ్బంది పడుతున్నారని, వీరిని సామాజిక సేవా దృక్పథంతో ఆదుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్థానిక రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెంటినియల్ వారిని కోరగా, క్లబ్ బృందం రూ. 55,000/- విలువ గల సి-పాప్ కృత్రిమ శ్వాస యంత్రం అయిన వైద్య పరికరాన్ని గురువారం స్థానిక పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవి చేతుల మీదగా సంస్థ ప్రెసిడెంట్ పొనకాల బాల సుబ్రమణ్యం, సెక్రటరీ తొట్టెంపూడి నవీన్ చక్రవర్తి మరియు క్లబ్ సభ్యుల తరపున అందచేశారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెంటెనియల్ వివిధ కమ్యూనిటీ సేవా ప్రాజెక్టులలో చురుకుగా పాల్గొంటోంది, భవిష్యత్ లో కూడా ఇలానే చాలా మంచి కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. మానవతా దృక్పథంతో కోరిన వెంటనే ఆదుకోవటానికి ముందుకు వచ్చిన రోటరీ క్లబ్ సభ్యులకు ఎమ్మెల్యే మాధవి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. ప్రత్యూష్, డా. శిల్ప, మాజీ అధ్యక్షురాలు కందిమళ్ల స్వప్న, పెరవలి కీర్తి, మన్నవ రాజగోపాల్, శరత్ బాబు, ఏడుకొండలు, ఎం. వీరయ్య, మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# కొండయ్యను అప్రతిష్టపాలు చేసేందుకే వైసీపీ కుట్ర

◆ధ్వజమెత్తిన కావూరిపాలెం గ్రామ టీడీపీ నాయకులు





చీరాల (చైతన్యరథం): ఎమ్మెల్యే ఎంఎం కొండయ్యను అప్రతిష్టపాలు చేసేందుకు వైసీపీ కుట్ర చేస్తోందని, అందుకు కోట బుజ్జిరెడ్డి సహకరిస్తున్నారని చీరాల మండలం కావూరివారిపాలెం పంచాయతీ పరిధిలోని గ్రామాల టీడీపీ నాయకులు ధ్వజమెత్తారు. బుధవారం వారు గ్రామ సచివాలయం వద్ద వాస్తవాలను వెల్లడించారు. బుజ్జిరెడ్డి ఎన్నికల ముందు వరకు వైసీపీలో ఉన్నారని, ఎన్నికలకు కొద్ది రోజుల ముందే టీడీపీకి మద్దతు తెలిపారన్నారు. అతను వైసీపీ హయాంలో చేసిన పనులకు బిల్లులు రాకపోతే ఎమ్మెల్యే కొండయ్య ఎలా బాధ్యుడవుతారని ప్రశ్నించారు. ఫీల్డ్ అసిస్టెంట్ వ్యవహారం ఓ మోసమన్నారు. వైసీపీ హయాంలో మొక్కల పంపిణీ, కాలువలో పూడిక తీతలు తదిరాలపై ఆ ఫీల్డ్ అసిస్టెంట్‌పై పలు అవినీతి ఆరోపణలు వచ్చాయన్నారు. గ్రామంలో జరిగిన సోషల్ ఆడిట్‌లో అవి బహిర్గతమైనట్లు తెలిపారు. అలాంటి వ్యక్తిని టీడీపీ హయాంలో ఎలా కొనసాగిస్తారన్నారు. ఇదిలావుంటే గతం లో ఏ ఎమ్మెల్యే కూడా మాకు పాతకావూరివారిపాలెం, బొగ్గులవారిపాలెం మధ్య, శ్మశాన వాటికకు రోడ్డు సౌకర్యం కల్పించలేదని, అది మా గ్రామాలకు దీర్ఘకాలిక సమస్య అని చెప్పారు. ఎమ్మెల్యే కొండయ్య ఎలాంటి హామీ ఇవ్వకుండానే ఆ రెండు గ్రామాల మధ్య శ్మశాన వాటికకు రోడ్డు వేయించారన్నారు. దీంతో 30 సంవత్సరాలుగా ఉన్న సమస్య పరిష్కారం అయిందన్నారు. గ్రామంలో టీడీపీలో రెండు వర్గాలు ఉన్నాయనేది అవాస్తవమని, నాయకు లు, కార్యకర్తలు, సానుభూతిపరులందరమూ ఒకటిగానే ఉన్నామని స్పష్టం చేశారు. బుజ్జిరెడ్డి ఒక్కరే ఒకటిగా ఉంటున్నారన్నారు. అతనికి ఇప్పటికీ వైసీపీతో అంతర్గతంగా సంబంధాలు ఉన్నాయని ఆరోపించారు. ఎమ్మెల్యే కొండయ్యపై నిందలు వేయడం, అంతా పథకం ప్రకారం జరిగిందన్నారు. ఇంకోసారి ఎవరైనా ఎమ్మెల్యే కొండయ్యపై అవాస్తవ నిందలు వేస్తే తగిన విధంగా స్పందిస్తామని నాయకులు తేల్చిచెప్పారు. కార్యక్రమంలో కావూరిపాలెం పంచాయతీ పరిధిలోని గ్రామాలకు చెందిన టీ డీపీ నాయకులు మంచాల లక్ష్మీతారకరాముడు, మంచాల చినరామిరెడ్డి, పాలిబోయిన శ్రీనివాసరెడ్డి, ఆసోది వేణుగోపాలరెడ్డి, మం చాల వెంకటేశ్వరరెడ్డి, దుద్దు అంకమ్మరావు, ఆసోది రామిరెడ్డి, బోగిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, బోగిరెడ్డి యదలారెడ్డి, నక్కల రవి, కావూరి శ్రీనివాసరెడ్డి, నక్కల బాబు, కుంచాల పోలిరెడ్డి పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్

◆ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

జగ్గయ్యపేట (చైతన్యరథం): నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నేటి నుంచి శుక్రవారం ఉదయం 10 గంటలకు జగ్గయ్యపేట మండలం, చిల్లకల్లు మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహించబడుతుంది. కావున జగ్గయ్యపేట రూరల్ మండల పరిధిలోని పౌరులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ఆవుల రామారావు, శీలం లక్ష్మయ్య, సోమ్లా నాయక్, గంగవరపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బెదింపులకు పాల్పడితే ప్రభుత్వం ఊరుకోదు

◆ఆలూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ వీరభద్ర గౌడ్

ఆలూరు (చైతన్యరథం): వెనుకబడిన ఆలూరు ప్రాంతంలో పరిశ్రమలు రాకుండా బెదిరింపులకు గురి చేసే వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆలూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ వీరభద్ర గౌడ్ అన్నారు. గురువారం సాయంత్రం ఆలూరు మండలం మొలగవల్లి గ్రామంలో ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి అనుచరులు దాడులు చేసి ధ్వంసం చేసిన విండ్ పవర్ కార్యాలయాలను ఆయన పరిశీలించారు. అనంతరం సిబ్బందితో దాడి ఘటనపై ఆరా తీశారు. ఇలాంటి దాడుల వల్ల పరిశ్రమలు పెట్టేందుకు కంపెనీలు ముందుకు రావడం కష్టం అన్నారు. దాడులకు పాల్పడిన వారిపై చట్టం తన పని తాను చేస్తుందన్నారు. ఆయన వెంట టీడీపీ నాయకులు రామనాథ్ యాదవ్, అశోక్, రవి, రాము, వెంకటేష్, సీనప్ప, మల్లయ్య, కురువ హనుమప్ప పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం

◆ఎంపీ బికే పార్థసారథి వెల్లడి

మడకశిర (చైతన్యరథం): మన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు గురువారం మడకశిర నియోజకవర్గంలో మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నామని హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథి వ్యాఖ్యానించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ సంక్షేమాన్ని అందిస్తూ ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గడిచిన 100 రోజుల్లో 100కు పైగా చేసిన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ మొదటి వంద రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం సామాజిక పింఛన్లు రూ.3 వేలు నుండి 4 వేల రూపాయలకు పెంచిందని, 2024 ఏప్రిల్ నుంచి పెంచిన పింఛను జూలై నెలలో 7వేల చొప్పున లబ్ధిదారులకు అందించామని వివరించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజల ఆస్తుల భద్రతకు భరోసా ఇచ్చిందన్నారు. నిరుద్యోగ యువతకు భరోసా కల్పిస్తూ మెగా డీఎస్సీ పై రాష్ట్ర ముఖ్యమంత్రి మొదట సంతకం చేశారని గుర్తు చేశారు. ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తున్నారని తెలిపారు. బడ్జెట్ లేకుండా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ప్రభుత్వం ముందుంది అని చెప్పారు. జగన్ ప్రభుత్వం దాదాపు 12 లక్షల కోట్ల అప్పు చేసి ఆంధ్రప్రదేశ్‌ను అంధకారంలోకి నెట్టారని తెలిపారు. అయినప్పటికీ పరిపాలన దక్షత, అనుభవం ఉన్న నారా చంద్రబాబునాయుడు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. త్వరలో ప్రతి మహిళలు సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తారని చెప్పారు. ఆ తరువాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని తెలిపారు. మేము గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా మడకశిర శాసనసభ్యులు ఎమ్. ఎస్ రాజు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస మూర్తి పాల్గొన్నారు.



# 2027 ప్రపంచకప్ వరకు రోహిత్ శర్మనే కెప్టెన్‌గా ఉండాలి: కాంగ్రెస్ ఎమ్మెల్యే




టీమిండియా కెప్టెన్‌గా రోహిత్ శర్మ మరో ప్రపంచకప్ అందించాలని ముంబై క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్, కర్జాత్-జామ్‌ఖేడ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే రోహిత్ పవార్ అన్నారు. తన నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఓ క్రికెట్ అకాడమీ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోహిత్ శర్మ హాజరయ్యాడు.

ఈ సందర్భంగా రోహిత్ పవార్ మాట్లాడుతూ.. 2027 ప్రపంచకప్ వరకు రోహిత్ శర్మ కెప్టెన్‌గా కొనసాగి మరో టైటిల్ అందించాలన్నారు. 'మాకు మరో ప్రపంచకప్ కావాలి. 2027 ప్రపంచకప్ వరకు రోహిత్ శర్మను కెప్టెన్‌గా కొనసాగించాలి'అని రోహిత్ పవార్ అన్నారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున అభిమానులు హాజరయ్యారు. రోహిత్ శర్మ నినాదాలతో క్రికెట్ అకాడమీ మారుమోగిపోయింది.

ఈ సందర్భంగా అభిమానులను ఉద్దేశించి రోహిత్ శర్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ప్రపంచకప్ గెలవడం తమ లక్ష్యమని, అది సాధించామని చెప్పుకొచ్చాడు. 'ఇటీవలే టీమిండియా అతిపెద్ద లక్ష్యమైన టీ20 ప్రపంచకప్ సాధించాం. ప్రపంచకప్ గెలవడం నాకు ఎంతో సంతోషాన్నిచ్చింది. అయితే నేను ఇక్కడికి వేరే కారణంతో వచ్చాను.

అందరూ ఇష్టపడే ఆట క్రికెట్. ఇక్కడ మేం క్రికెట్ అకాడమీని ప్రారంభించబోతున్నాం. తదుపరి యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, జస్‌ప్రీత్ బుమ్రా ఇక్కడి నుంచే వస్తారు. మీ ప్రేమకు కృతజ్ఞతలు. మళ్లీ ఇక్కడికి వచ్చేందుకు ప్రయత్నిస్తాను.'అని అభిమానులను ఉద్దేశించి రోహిత్ మరాఠీలో మాట్లాడాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

ఇటీవల బంగ్లాదేశ్‌తో ముగిసిన రెండు టెస్టుల సిరీస్‌ను టీమిండియా 2-0తో క్లీన్ స్వీప్ చేసిన విషయం తెలిసిందే. ఫలితం తేలదనుకున్న కాన్పూర్ టెస్ట్‌లో రోహిత్ తన దూకుడైన సారథ్యంతో విజయాన్ని అందించాడు. బజ్‌బాల్‌ను మించిన గమ్‌బాల్‌తో బంగ్లాదేశ్‌ను మట్టికరిపించాడు. టీ20 ప్రపంచకప్ అనంతరం రోహిత్ శర్మ అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే.

దాంతోనే అతను ఇంటికి తిరిగి వచ్చాడు. న్యూజిలాండ్‌తో టెస్ట్ సిరీస్‌తో మళ్లీ మైదానంలో అడుగు పెట్టనున్నాడు. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని యంగ్ ఇండియా.. బంగ్లాదేశ్‌తో ఆదివారం నుంచి ప్రారంభమయ్యే టీ20 సిరీస్ ఆడనుంది.




## ఐపీఎల్ 2025..
## ఢిల్లీ క్యాపిటల్స్ హెడ్ కోచ్‌గా సిక్సర్ల సింగ్..!

ఐపీఎల్ 2025 సీజన్ కోసం ఢిల్లీ క్యాపిటల్స్ సమాయత్తం అవుతోంది. తమ జట్టు ప్రక్షాళనకు పూనుకున్న ఢిల్లీ మేనేజ్‌మెంట్.. ముందుగా హెడ్ కోచ్ రికీ పాంటింగ్‌పై వేటు వేసింది. తదుపరి హెడ్ కోచ్‌గా టీమిండియా దిగ్గజ ఆటగాళ్లను నియమించుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే వరల్డ్ కప్ విన్నర్స్ యువరాజ్ సింగ్, సురేశ్ రైనాలతో ఢిల్లీ మేనేజ్‌మెంట్ చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

ఇప్పటికే ఐపీఎల్ 2025 మెగా వేలానికి సంబంధించిన రిటెన్షన్ రూల్స్‌ను బీసీసీఐ ప్రకటించింది. అక్టోబర్ 31లోగా తమ రిటెన్షన్ జాబితాలను సమర్పించాలని 10 ఫ్రాంచైజీలను బీసీసీఐ ఆదేశించింది. ఐదుగురిని నేరుగా రిటైన్ చేసుకోవడంతో ఒక ఆర్‌టీమ్ కార్డ్‌కు అవకాశం కల్పించింది. పర్స్ వాల్యూను రూ. 120 కోట్లకు పెంచింది.

ఇక రికీ పాంటింగ్‌ను తొలగించిన అనంతరం రాహుల్ ద్రవిడ్‌తో ఆ స్థానాన్ని భర్తీ చేయాలని ఢిల్లీ క్యాపిటల్స్ భావించింది. కానీ అతను రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టడంతో ఢిల్లీ.. కొత్త కోచ్ కోసం అన్వేషణ మొదలుపెట్టింది. విదేశీ కోచ్‌ల కంటే స్వదేశీ ఆటగాళ్లనే నియమించుకోవాలని భావిస్తోంది. ప్రతిభ కలిగిన ఇండియన్ ప్లేయర్లను జట్టులోకి తీసుకురావాలంటే స్వదేశీ కోచ్‌లే ఉండాలని నమ్ముతోంది. ఈ క్రమంలోనే యువరాజ్ సింగ్, సురేశ్ రైనాలతో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ఢిల్లీ డైరెక్టర్ సౌరవ్ గంగూలీకి యువరాజ్ సింగ్‌తో మంచి సంబంధాలు ఉన్న నేపథ్యంలో అతనే హెడ్ కోచ్‌గా ఎంపికవుతాడనే ప్రచారం జోరుగా సాగుతోంది.

ఇప్పటికే యువరాజ్ సింగ్.. కొంతమంది కుర్రాళ్లకు మెంటార్‌గా వ్యవహరిస్తున్నాడు. అభిషేక్ శర్మ, దేవదత్ పడిక్కల్ వంటి కుర్రాళ్లకు స్పెషల్ ట్రైనింగ్ ఇచ్చాడు. సపోర్ట్ స్టాఫ్ కూడా పూర్తిగా స్వదేశీ ఆటగాళ్లే ఉండాలని ఢిల్లీ క్యాపిటల్స్ భావిస్తోంది. టీమిండియా మాజీ బౌలింగ్ కోచ్ పరాస్ మాంబ్రే, మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్, ఇర్ఫాన్ పఠాన్‌లను అసిస్టెంట్ కోచ్‌లుగా నియమించుకోవాలనుకుంటోంది.

లక్నో సూపర్ జెయింట్స్, పంజాబ్ కింగ్స్, కేకేఆర్, రాజస్థాన్ రాయల్స్ ఇప్పటికే కోచ్‌లను నియమించుకోగా.. ఢిల్లీ క్యాపిటల్స్ మాత్రం ఇంకా జాప్యం చేస్తోంది. హెడ్ కోచ్ ఖరారు అయితేనే.. రిటెన్షన్ జాబితాను సిద్ధం చేసుకోవడాని ఆస్కారం ఉంటుంది. లేకుంటే సౌరవ్ గంగూలీపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. తమ కెప్టెన్ రిషభ్ పంత్‌ను రిటైన్ చేసుకుంటామని ఇప్పటికే ఢిల్లీ మేనేజ్‌మెంట్ స్పష్టం చేసింది.

## మనీలాండరింగ్ కేసులో అజహరుద్దీన్‌కు ఈడీ సమన్లు

టీమిండియా మాజీ క్రికెటర్, కాంగ్రెస్ నేత మహమ్మద్ అజహరుద్దీన్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లు జారీ చేసింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) పరిధిలో జరిగిన అవకతవకల వ్యవహారానికి సంబంధించి గురువారం ఈడీ సమన్లు జారీ చేసింది. హెచ్‌సీఏ ప్రెసిడెంట్‌గా ఉన్న కాలంలో నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు అజహరుద్దీన్ ఆరోపణలు ఎదుర్కొన్నారు.

ఉప్పల్ స్టేడియంకు సంబంధించి జనరేటర్లు, అగ్నిమాపక వ్యవస్థలు, ఇతర సామగ్రి కొనుగోళ్లకు సంబంధించి రూ.20 కోట్ల మేర అవకతవకలు జరిగినట్లు ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో మనీలాండరింగ్ కేసులో ఈడీ నుంచి తొలిసారి అజహరుద్దీన్ సమన్లు అందుకున్నారు. విచారణకు హాజరు కావాలని ఈడీ నోటీసులు జారీ చేసింది. ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు మొదలుపెట్టింది.

గతేడాది ఫిబ్రవరిలో అజహరుద్దీన్‌ను హెచ్‌సీఏ అధ్యక్ష పదవి నుంచి సుప్రీంకోర్టు తప్పించిన విషయం తెలిసిందే. అంతేగాక హెచ్‌సీఏ పనితీరును పరిశీలించేందుకు, సమస్యలను పరిష్కరించేందుకు రిటైర్డ్ జస్టిస్ ఎల్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏకసభ్య కమిటీ ఏర్పాటు చేసింది. కాగా, గత హెచ్‌సీఏ అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకుండా అజహరుద్దీన్ పై కమిటీ అనర్హత వేటు వేసింది. ఏకకాలంలో హెచ్‌సీఏ, డెక్కన్ బ్లూస్ క్లబ్ అధ్యక్షుడిగా వ్యవహరించి నిబంధనలు ఉల్లంఘించినందు అనర్హత వేటు వేస్తున్నట్లు తెలిపింది.

కాగా, మాజీ క్రికెటర్‌తో పాటు కాంగ్రెస్ నేత అయిన అజహరుద్దీన్ గత అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. ఇక క్రికెట్ కెరీర్ విషయానికొస్తే అజహరుద్దీన్ టీమిండియా సారథిగా కూడా బాధ్యతలు నిర్వర్తించాడు. 99 టెస్టులు, 334 వన్డేలు ఆడాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో 6,215 పరుగులు, వన్డేల్లో 9,378 పరుగులు సాధించాడు.

## డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో.. ఆస్ట్రేలియా కొంపముంచిన కివీస్.. రేసులో శ్రీలంక!

బంగ్లాదేశ్‌తో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌ను భారత్ 2-0తో కైవసం చేసుకుంది. కాన్పూర్ వేదికగా జరిగిన ఆఖరి టెస్టులో వర్షం కారణంగా దాదాపు రెండున్నర రోజుల ఆట కోల్పోయినప్పటికీ టీమిండియా గొప్పగా పోరాడి మ్యాచ్‌ను గెలుచుకుంది. 173.2 ఓవర్లలో ముగిసిన రెండో టెస్టులో ఏడు వికెట్ల తేడాతో బంగ్లాను చిత్తుగా ఓడించింది. టెస్టు క్రికెట్ చరిత్రలో ఇది నాలుగో చిన్న మ్యాచ్.

ఈ విజయంతో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ బెర్తును టీమిండియా మరింత పదిలం చేసుకుంది. డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో ప్రస్తుతం భారత్ 74.24 శాతంతో అగ్రస్థానంలో ఉంది. అయితే ఫైనల్ బెర్తు సాధించడానికి భారత్‌కు అవకాశాలు మెరుగ్గా ఉన్నప్పటికీ గ్యారెంటీ అయితే లేదు. మరో రెండు వారాల్లో ప్రారంభం కానున్న న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్, నవంబర్ ఆఖర్లో మొదలుకానున్న ఆస్ట్రేలియాతో అయిదు టెస్టుల సిరీస్ ఫలితంపై భారత్ ఆధారపడాల్సి ఉంది.

ఈ ఎనిమిది టెస్టుల్లో భారత్ విజయం సాధిస్తే 85.09 శాతంతో అగ్రపీఠాన్ని కైవసం చేసుకుంటుంది. మిగిలిన జట్ల ఫలితాలతో సంబంధం లేకుండా ముచ్చటగా మూడోసారి డబ్ల్యూటీసీ ఫైనల్ చేరుకుంటుంది. అయితే టీమిండియా నాలుగు విజయాలు, రెండు డ్రాలతో ఈ సైకిల్ ముగిస్తే 67.54 విజయ శాతానికి పడిపోతుంది. అప్పుడు ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది.

మరోవైపు శ్రీలంక అనూహ్యంగా ఫైనల్ రేసులోకి వచ్చింది. ఇంగ్లండ్, న్యూజిలాండ్ జట్లపై కలిపి హ్యాట్రిక్ విజయాలు సాధించి టేబుల్‌లో 55.56 విజయ శాతంతో మూడో స్థానానికి ఎగబాకింది. కివీస్ 0-2 ఓటమి ఆస్ట్రేలియాను పరోక్షంగా ప్రమాదంలోకి నెట్టింది. లంక ఫైనల్ బెర్తు అవకాశాలు గణనీయంగా పెంచుకుంది. శ్రీలంక ఇంకా నాలుగు టెస్టులు ఆడాల్సి ఉంది. స్వదేశంలో ఆస్ట్రేలియాతో రెండు, దక్షిణాఫ్రికాలో రెండు మ్యాచ్‌లు ఆడనుంది.

ఈ నాలుగింట్లో శ్రీలంక 3-1తో గెలిచినా 61.54 విజయ శాతంతో ఈ డబ్ల్యూటీసీ సైకిల్‌ను ముగిస్తుంది. ఈ గెలుపు శాతం టాప్-2లో ఉండటానికి ఛాన్స్ ఉంది. ఈ నేపథ్యంలో ఫైనల్ బెర్తు కోసం ఆస్ట్రేలియా తప్పక విజయం సాధించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం ఆసీస్ 62.5 శాతంతో రెండో స్థానంలో ఉంది. ఆడాల్సిన ఏడింట్లో గెలిస్తే 76.32 శాతంతో ముగిస్తుంది. అయితే శ్రీలంక చేతిలో ఆసీస్ 0-2తో ఓడితే.. భారత్ చేతిలో ఒక్క టెస్టు కూడా పరాజయం చవిచూడకుండా కనీసం 4-0తో కంగారూలు గెలవాల్సి ఉంటుంది. లంకపై కివీస్ గెలిస్తే ఆస్ట్రేలియాకు ఇంత ఒత్తిడి ఉండేది కాదు. టాప్-2 కోసం భారత్, ఆసీస్ మధ్యే పోటీ ఉండేది.

# టీమిండియాకు రోహిత్ అత్యుత్తమ సారథి: హర్భజన్ సింగ్





టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ కంటే రోహిత్ శర్మ అత్యుత్తమ సారథని మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ అన్నాడు. రోహిత్ శర్మ ఆటగాళ్లతో సన్నిహితంగా ఉంటాడని, ధోనీ మాత్రం అలా కాదని తెలిపాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న హర్భజన్ సింగ్.. రోహిత్, ధోనీ కెప్టెన్సీ మధ్య ఉన్న తేడాను వివరించాడు.

'ధోనీ కంటే రోహిత్ శర్మ కెప్టెన్సీనే నాకిష్టం. ఎందుకంటే రోహిత్ శర్మ ఆటగాళ్లకు ప్రాధాన్యత ఇస్తాడు. వారి దగ్గరకు వెళ్లి మాట్లాడుతాడు. వారికేం కావాలో అడుగుతాడు. అందుకే ఆటగాళ్లంతా రోహిత్ శర్మతో సన్నిహితంగా ఉంటారు. కానీ ధోనీ అలా కాదు. అతని కెప్టెన్సీ శైలి భిన్నంగా ఉంటుంది. ఎవరితోనూ ఏ మాట్లాడడు. బౌలర్ దగ్గరకు వెళ్లి కనీసం ఎలాంటి ఫీల్డ్ కావాలని కూడా అడగడు. తప్పుల నుంచి పాఠాలు నేర్చుకోవాలని భావిస్తాడు.'అని హర్భజన్ సింగ్ చెప్పుకొచ్చాడు.

టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీ గొప్ప ఆటగాడని హర్భజన్ సింగ్ ప్రశంసించాడు. మెగా టోర్నీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తారని కొనియాడాడు. 'విరాట్ కోహ్లీ గొప్ప ఆటగాడు. మెగా టోర్నీలు, కీలక ఫైనల్లో ఎప్పుడూ అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తాడు. గత టీ20 ప్రపంచకప్ ఫైనల్లోనూ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. టీ20 ఫార్మాట్‌లో పరుగులు ఎలా చేయాలో కోహ్లీకి బాగా తెలుసు. 'అని భజ్జీ చెప్పుకొచ్చాడు.

ఐపీఎల్ 2024 సీజన్‌లో ఆర్‌సీబీతో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో సీఎస్‌కే ఓటమి పాలవ్వడంతో ధోనీ తీవ్ర ఆగ్రహానికి గుర య్యాడని, డ్రెస్సింగ్ రూమ్‌కు సమీపంగా ఉన్న టీవీని పగలగొట్టాడని కూడా హర్భజన్ సింగ్ తెలిపాడు. 'సంచలన విజయంతో ఆర్‌సీబీ సంబరాలు చేసుకుంది. ఈ మ్యాచ్‌కు నేను కామెంటేటర్‌గా వ్యవహరించాను. మ్యాచ్ అనంతరం ఆర్‌సీబీ సంబరాలనుపై నుంచి చూశాను. ఓవైపు బెంగళూరు ఆటగాళ్లు సంబరాలు చేసుకుంటుండగా.. మరోవైపు సీఎస్‌కే ఆటగాళ్లు వారికి కరచాలనం ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. కానీ, ఆర్‌సీబీ ఆటగాళ్లు వారిని పట్టించుకోలేదు. దాంతో అసహనానికి గురైన ధోనీ.. అక్కడి నుంచి డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లాడు. అలా వెళ్లే క్రమంలో బయట ఉన్న ఓ స్క్రీన్‌ను చేతిలో బలంగా బాదాడు.

ప్రతీ ఆటగాడికి భావోద్వేగాలు ఉంటాయి. క్రీడల్లో ఇలాంటి ఘటనలు సహజం.'అని హర్భజన్ సింగ్ చెప్పుకొచ్చాడు. ఈ వ్యాఖ్యలను సీఎస్‌కే ఫిజియోథెరపిస్ట్ టామీ సిమ్‌సెక్ ఖండించాడు. ఫేక్ న్యూస్ అని ఇన్‌స్టాగ్రామ్‌లో పేర్కొన్నాడు.

# ఎస్‌బీఐ నకిలీ బ్రాంచ్ తెరిచారు.. లక్షల్లో మోసం చేశారు!

## ◆ఛత్తీస్‌గఢ్‌లో కొత్త తరహా మోసం

రాయ్‌పూర్: మరో కొత్త తరహా మోసం వెలుగులోకి వచ్చింది. ఏకంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) పేరుతో నకిలీ బ్రాంచ్‌ను తెరిచారు. కొందరు వ్యక్తుల నుంచి డబ్బులు వసూలు చేసి ఉద్యోగులుగా నియమించారు. ఆ బ్రాంచ్‌లో బ్యాంకు కార్యకలాపాలు కూడా ప్రారంభించారు. గ్రామస్తుల నుంచి డబ్బులు జమ చేసుకున్నారు. సమీపంలోని ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్‌కు సమాచారం అందడంతో ఈ మోసం బయటపడింది. ఛత్తీస్‌గఢ్‌లోని శక్తి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కొందరు వ్యక్తులు భారీ బ్యాంకింగ్ మోసాన్ని పక్కాగా ప్లాన్ చేసి అమలు చేశారు. మారుమూల ప్రాంతమైన ఛపోరా గ్రామంలోని ఓ కాంప్లెక్స్‌లో షాపును అద్దెకు తీసుకున్నారు. అందులో ఏకంగా ఎస్‌బీఐ పేరుతో నకిలీ బ్రాంచ్‌ను తెరిచారు. నిజమైన బ్యాంకుగా నమ్మించేందుకు ఫర్నిచర్‌తోపాటు క్యాష్ కౌంటర్ వంటివి ఏర్పాటు చేశారు.



కాగా, బ్యాంకు ఉద్యోగాల పేరుతో రెండు నుంచి ఆరు లక్షల వరకు మహిళలతో సహా ఆరుగురు వ్యక్తుల నుంచి డబ్బులు దండుకున్నారు. వారికి నకిలీ నియామక పత్రాలు ఇవ్వడంతోపాటు శిక్షణ కూడా ఇచ్చారు. బయోమెట్రిక్ హాజరుతో వారు బ్యాంకు విధులకు హాజరయ్యారు. ఎస్‌బీఐ కొత్త బ్రాంచ్ ఏర్పాటు పట్ల గ్రామస్తులు కూడా సంతోషం వ్యక్తం చేశారు. లావాదేవీల కోసం ఆ బ్రాంచ్‌కు వెళ్లారు.

అయితే సుమారు పది రోజుల పాటు పని చేసిన ఎస్‌బీఐ నకిలీ బ్రాంచ్ గురించి సమీపంలోని దబ్రా బ్రాంచ్ మేనేజర్ దృష్టికి వచ్చింది. ఈ బ్రాంచ్ పట్ల ఆయన అనుమానం వ్యక్తం చేశారు. దీంతో సెప్టెంబర్ 27న ఎస్‌బీఐ అధికారులు, పోలీసులు కలిసి అక్కడకు వెళ్లారు. అచ్చం ఎస్‌బీఐ బ్రాంచ్ మాదిరిగా కనిపించడంతోపాటు బ్యాంకింగ్ సేవలు నిర్వహిస్తున్న నకిలీ బ్రాంచ్‌ను చూసి వారు అవాక్కయ్యారు.

మరోవైపు నకిలీ బ్రాంచ్‌లో పని చేస్తున్న ఉద్యోగులకు నకిలీ నియామక పత్రాలు ఇచ్చినట్లు పోలీసులు తెలుసుకున్నారు. ఈ నకిలీ బ్రాంచ్‌కు మేనేజర్‌గా వ్యవహరించిన పంకజ్‌తోపాటు రేఖా సాహు, మందిర్ దాస్‌తో సహా నలుగురు ఈ స్కామ్‌కు పాల్పడినట్లు గుర్తించారు. ఈ మోసంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గ్రామస్తులు డబ్బులు పోగొట్టుకోగా, నిజంగా బ్యాంకు ఉద్యోగమని నమ్మి నియామక పత్రాలు పొందినవారు కూడా చిక్కుల్లో పడ్డారు.

# మణిపూర్‌లో ఇద్దరు బందీల విడుదల

## ◆తొలిసారి మైతీ, కుకీ సభ్యుల ఆలింగనం



ఇంఫాల్: జాతుల మధ్య ఘర్షణలతో రగులుతున్న మణిపూర్‌లో అరుదైన సంఘటన జరిగింది. పొరపాటున కుకీ ప్రాంతంలోకి ప్రవేశించిన మైతీ యువకులను ప్రాణాలతో విడిచిపెట్టారు. ఈ నేపథ్యంలో ఘర్షణలు మొదలైన తర్వాత తొలిసారి మైతీ, కుకీ సభ్యులు ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. సెప్టెంబర్ 27న మైతీ వర్గానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మరో మైతీ వ్యక్తితో కలిసి జనరల్ డ్యూటీ కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ పరీక్షకు హాజరయ్యేందుకు అస్సాం రైఫిల్స్ క్యాంప్‌నకు బయలుదేరారు. అయితే గూగుల్ మ్యాప్స్‌పై ఆధారపడిన వారు పొరపాటున కాంగ్‌పోక్పిలోని కుకీ ఆధిపత్య గ్రామంలోకి ప్రవేశించారు. ఈ నేపథ్యంలో కుకీ గ్రామ వలంటీర్లు వారిని నిర్బంధించారు. ఒక వ్యక్తిని తర్వాత విడుదల చేశారు.

కాగా, ఇద్దరు మైతీ వ్యక్తుల నిర్బంధం గురించి సీఎం బీరెన్ సింగ్ దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో వారి విడుదల కోసం అన్ని ప్రయత్నాలు చేశారు. కాంగ్‌పోక్పి జిల్లాలోని కుకీ సివిల్ సొసైటీ గ్రూప్ కమిటీల గిరిజన ఐక్యత సంఘం (సీవోటీయూ) మధ్యవర్తిత్వం వహించింది. ఇరు వర్గాలతో చర్చలు జరిపింది. ఇంఫాల్ జైలులో ఉన్న కుకీ-జో ఖైదీలందరినీ వారి ఆధిపత్య ప్రాంతమైన చురచంద్‌పూర్‌కు తరలించాలని, కాంగ్‌పోక్పి జిల్లాలోని ఫైలెంగ్‌మోంగ్‌లో కొత్త పోలీసు స్టేషన్ ఏర్పాటు చేయాలని ఇద్దరు మైతీలను నిర్బంధించిన కుకీ గ్రామ వలంటీర్లు డిమాండ్ చేశారు.

మరోవైపు ప్రభుత్వంతో చర్చల తర్వాత ఇంఫాల్ జైలులో ఉన్న కుకీ, జో వర్గాలకు చెందిన 11 మందిని సపర్మీనాలోని జైలుకు తరలించారు. అలాగే ఫైలెంగ్‌మాంగ్‌లో పోలీస్ స్టేషన్‌ను రెండు, మూడు రోజుల్లో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఈ నేపథ్యంలో నిర్బంధంలో ఉన్న ఇద్దరు మైతీ వ్యక్తులను కుకీ గ్రామ వలంటీర్లు విడుదల చేశారు.

కాగా, విడుదల చేసిన ఇద్దరు మైతీ వ్యక్తులను కుకీ సివిల్ సొసైటీ గ్రూప్ గురువారం పోలీసులకు అప్పగించింది. ఈ సందర్భంగా ఈ రెండు జాతుల మధ్య ఘర్షణలు మొదలైన 17 నెలల తర్వాత మైతీ, కుకీ సభ్యులు తొలిసారి ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. మైతీ యువకులు సురక్షితంగా తిరిగి వచ్చేందుకు కృషి చేసిన కేంద్ర, రాష్ట్ర అధికారులకు సీఎం బీరెన్ సింగ్ ధన్యవాదాలు తెలిపారు.



# మాజీ మంత్రి హత్య కేసులో మాజీ ఎమ్మెల్యేకు జీవితఖైదు

న్యూఢిల్లీ: బీహార్ మాజీ మంత్రి బ్రిజ్ బిహారీ ప్రసాద్ హత్య కేసులో మాజీ ఎమ్మెల్యే మున్నా శుక్లాకు గురువారం సుప్రీంకోర్టు జీవితకాల జైలుశిక్ష విధించింది. 1998లో జరిగిన హత్య కేసులో మాజీ ఎమ్మెల్యేతో పాటు మరో వ్యక్తికి కూడా జీవితఖైదు విధించారు. జస్టిస్ సంజీవ్ ఖన్నా, సంజయ్ కుమార్, ఆర్ మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసులో తీర్పునిచ్చింది. మాజీ మంత్రి హత్య కేసులో దోషుల్ని విడుదల చేస్తూ ఇచ్చిన పాట్నా హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు పక్కనపెట్టింది. నిందితులు మంటు తివారీ, మాజీ ఎమ్మెల్యే శుక్లా 15 రోజుల్లోగా లొంగిపోవాలని కోర్టు ఆదేశించింది. మాజీ ఎంపీ సూరజ్‌భాన్ సింగ్‌తో పాటు మరో ఆరుగురిని ఈ కేసులో బెనిఫిట్ ఆఫ్ డౌట్ కింద నిర్దోషులుగా ప్రకటించారు. 302(మర్డర్), 307 (హత్యాయత్నం) కేసుల కింద తివారీ, శుక్లాపై అభియోగాలు రుజువు అయినట్లు కోర్టు పేర్కొంది.



# సిద్ధరామయ్యను ముప్పుతిప్పలు పెడుతున్న 'ముడా'

## ◆కర్ణాటక ముఖ్యమంత్రిపై మరో ఫిర్యాదు

బెంగళూరు: మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ ('ముడా') కుంభకోణం వ్యవహారం కర్ణాటక సీఎం సిద్ధరామయ్యను ముప్పుతిప్పలు పెడుతోంది. ఈ నేపథ్యంలో సిద్ధరామయ్య ముడా స్కామ్‌లో సాక్ష్యాలను తారుమారు చేశారనే ఫిర్యాదు నమోదైంది. ముడా కేసులోని ఫిర్యాదుదారుల్లో ఒకరైన ప్రదీప్ కుమార్ ఈ మేరకు ఈడీకి ఫిర్యాదు దాఖలు చేశారు. ఇక తాజా ఫిర్యాదులో సీఎం కుమారుడు యతీంద్ర పేరును సైతం జోడించడం గమనార్హం. ఇదిలా ఉండగా ముడా కుంభకోణం కేసులో విచారణ ఎదుర్కొంటున్న సిద్ధరామయ్య ఎప్పటికైనా సత్యమే గెలుస్తుందన్న నమ్మకం తనకు ఉందన్నారు. మైసూరులోని చాముండేశ్వరీ ఆలయ ప్రాంగణంలో గురువారం దసరా ఉత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. ప్రజలు, అమ్మవారి ఆశీస్సులు ఉన్నంత వరకూ తనను ఎవరూ ఏమీ చేయలేరని సీఎం పేర్కొన్నారు. తాను ఏ తప్పు చేయలేదని, తప్పు చేసి ఉంటే ఇంతకాలం రాజకీయాల్లో ఉండడం అసాధ్యమన్నారు. జేడీఎస్ ఎమ్మెల్యే ముడా సభ్యుడు జేటీ దేవగౌడకు నిజం ఏమిటో తెలుసు కాబట్టే వేరే పార్టీలో ఉన్నా నిజం మాట్లాడుతున్నారన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. దేవగౌడ సైతం సిద్ధరామయ్యకు మద్దతుగా మాట్లాడుతూ.. భాజపాపై విరుచుకుపడ్డారు.

# ఐదు భాషలకు ప్రాచీన హోదా

## ◆రైల్వే ఉద్యోగులకు బోనస్

## ◆కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. రైల్వే ఉద్యోగులకు బోనస్ ప్రకటించడంతో పాటు 'నేషనల్ మిషన్ ఆన్ ఎడిబిల్ ఆయిల్- ఆయిల్ సీడ్స్'కు ఆమోదం తెలిపింది. దేశంలో మరో ఐదు భాషలకు ప్రాచీన హోదా కల్పించేందుకు ఆమోద ముద్ర వేసింది. దీంతో మరాఠీ, పాళి, ప్రాకృతం, అస్సామీ, బెంగాలీ భాషలకు ప్రాచీన హోదా దక్కనుంది.



ఇప్పటికే తెలుగు సహా ఆరు భాషలకు ప్రాచీన హోదా ఉన్న విషయం తెలిసిందే. రాబోయే ఆరేళ్లలో నూనెగింజల ఉత్పత్తికి రూ.10,103 కోట్లు ఖర్చు చేయనుంది. వంట నూనె దిగుమతులపై ఆధారపడకుండా స్వయం సమృద్ధి సాధించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకుంది.

పండగల నేపథ్యంలో రైల్వే ఉద్యోగులకు బోనస్ చెల్లించేందుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దేశవ్యాప్తంగా 11.72 లక్షల మంది రైల్వే ఉద్యోగులకు 78 రోజుల ఉత్పాదక అనుసంధానిత బోనస్‌గా రూ.2028.57 కోట్లు చెల్లించాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.

చెన్నై మెట్రో రైల్ ప్రాజెక్టు రెండో దశకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు ట్రాఫిక్‌ను సులభతరం చేయడంతో పాటు ఆర్థిక వృద్ధిని మెరుగుపరచడంలో సహాయపడుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఫేజ్-2లో భాగంగా రూ.63,246 కోట్లతో 119 కి.మీల మేర ఈ భారీ ప్రాజెక్టు చేపట్టేందుకు కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్టు కింద మూడు కారిడార్లుగా మొత్తం 120 స్టేషన్లు నిర్మించనున్నారు.

వంట నూనెలు దేశ వార్షిక అవసరాల్లో 50శాతానికి పైగా భారత్ దిగుమతులపైనే ఆధారపడుతోంది. దీంట్లో స్వయం సమృద్ధి సాధించేందుకు ప్రణాళిక రూపొందించింది. 2022-23 నాటికి 39 మిలియన్ టన్నుల నూనెగింజలను దేశంలో ఉత్పత్తి చేస్తుండగా 2030-31 నాటికి 69.7 మిలియన్ టన్నులకు పెంచడమే లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే, సాగును అదనంగా 40 లక్షల హెక్టార్లు పెంచేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకుంది.

# జైళ్లలో కుల వివక్షపై అభ్యంతరం

## ◆సుప్రీంకోర్టు చారిత్రక తీర్పు

ఢిల్లీ: జైలు మాన్యువల్స్‌లో కులం కాలమ్‌ను తొలగించాలని కేంద్రం, రాష్ట్రాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. చిన్న కులాల ఖైదీలతో మరుగుదొడ్లు కడిగించడం వంటి స్కావెంజింగ్ పనులు, అగ్ర కులాల వారికి వంట పనుల కేటాయింపు వివక్షే అవుతుందని ధర్మాసనం స్పష్టం చేసింది. జైళ్లలో కుల ఆధారిత వివక్ష, విభజన ఉందని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై గురువారం విచారించిన కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి చర్యలు అంటరానితనం కిందకే వస్తాయని పేర్కొంది. కులం ఆధారంగా ఖైదీలను వేరుగా ఉంచడం మార్పు తీసుకురాదని, వారి ఆత్మగౌరవానికి భంగం కలిగించడం వలసవాద వ్యవస్థకు చిహ్నమని వెల్లడించింది. "కొన్ని రాష్ట్రాల్లో కులం ఆధారంగా ఖైదీలకు పనులను అప్పగిస్తున్నారు. జైలులో గదుల కేటాయింపునకు సంబంధించిన నిబంధనలు సరికావు. షెడ్యూల్డ్ కులాల ఖైదీలకే క్లీనింగ్ పనులు అప్పగించడం విస్మయం కలిగిస్తోంది. కింది కులాల ఖైదీలకు మాత్రమే శుభ్రపరిచే పని, అగ్రవర్ణ ఖైదీలకు వంట పనులు ఇవ్వడం ఆర్టికల్ 15ను ఉల్లంఘించడమే. అభ్యంతరకరంగా ఉన్న నిబంధనలను అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు మూడు నెలల్లో మార్చాలి. ఈ నిర్ణయం అమలుకు సంబంధించిన నివేదికను కూడా కోర్టులో సమర్పించాలి" అని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ సారథ్యంలోని ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. ఖైదీలపై వివక్షకు కులం కారణం కారాదని, అలాంటి వాటిని అనుమతించేది లేదని తెలిపింది. పని విషయంలో అందరికీ సమాన హక్కు కల్పించాలని వివరించింది. ప్రమాదకరంగా ఉన్న మురుగునీటి ట్యాంకులను శుభ్రం చేసే పనులకు ఖైదీలను అనుమతించకూడదని సూచించింది.

